Visakha
Samacharam
MINI
FUNCTION HALL
100 Seating
Call : 93939 49345

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM

Postal Registration No. VSP / 96/ 2024 - 26.
visit: www.visakhasamacharam.com

విశాఖ సమాచారమ్

RNI No.52722/90 సంపుటి : 34 సంచిక : 134 విశాఖపట్నం, 05 మార్చి 2024 మంగళవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

WANTED
Office Assistant-1
Jr. Accountant-1
For an Audit Firm
at Seethammadhara
Call : 95334 94102

వయో శ్రీ పథకం ప్రారంభించిన జివీఎల్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): రాజ్యసభ సభ్యులు జివిఎల్ నరసింహారావు గారి సహకారంతో వయో శ్రీ యోజన కార్యక్రమం కైలాసపురం డి.ఎల్.బి గ్రౌండ్స్ లో జరిగింది.

ముఖ్య అతిథిగా విచ్చేసిన శ్రీ జివిఎల్ ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు . ఈ సందర్భంగా వారు విచ్చేసిన వయో శ్రీ లను (వృద్ధులను) వ్యక్తిగతంగా కలిసి ఆరోగ్య సమస్యలను తెలుసుకున్నారు . ఈ సందర్భంగా వారు ప్రసంగిస్తూ వయో శ్రీ పథకములో లబ్ధిదారులకు రూ . 12000 ఖరీదు గల ఉపకరణములు లభిస్తాయని , అర్హులైన అందరూ పేరును నమోదు చేసుకోవాలని కోరారు .

గౌరవ అతిథి :- మాజీ శాసనసభ్యులు పి విష్ణుకుమార్ రాజు ప్రసంగిస్తూ 2017 లో ప్రారంభించబడిన వయో శ్రీ పథకమును జివిఎల్ విశాఖలో పునః ప్రారంభించారని అన్నారు . ఈ పథకము ద్వారా పేద వృద్ధులకు ప్రధాని మోడీ బానటగా నిలుస్తారని అన్నారు.

నగర డిప్యూటీ మేయర్ కట్టమూరి సతీష్ ప్రసంగిస్తూ ఇది ఒక మహత్తర సేవా కార్యక్రమము అని , వృద్ధులను ఆదుకొనుటలో ఆనందము కలదని , జివిఎల్ తలపెట్టిన వయో శ్రీ పథకమునకు సమాజంలోని ప్రతి ఒక్కరూ చేయూతనివ్వాలని

(మిగతా 2లో)

మహిళా మోర్చా ఆధ్వర్యంలో నారీ శక్తి వందన్ మారథాన్ ర్యాలీ

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): సోమవారం ఉదయం భారతీయ జనతా పార్టీ విశాఖపట్నం జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు ఉమ్మిడి సుజాత రాజ్ ఆధ్వర్యంలో నారీ శక్తి వందనం మారథాన్ ర్యాలీ జరిగింది. ఈ ర్యాలీ ఎల్ఐసీ బిల్డింగ్ దగ్గర ఉన్న అంబెద్కర్ విగ్రహం నుండి బయల్దేరి ఆర్కేసీ కాంప్లెక్స్ మీదుగా ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల వరకు సాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజేపి మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు నిర్మల కిషోర్ విచ్చేసారు.

ఈ సందర్భంగా నిర్మల కిషోర్ మాట్లాడుతూ మహిళల జీవితాలలో మార్పు మరియు అభివృద్ధి కోసం మన ప్రధాని నరేంద్ర మోడీ గారు నిరంతరం కృషి చేస్తున్నారని, ఈ అభివృద్ధి నిరంతరం జరుగుతుందని, దీనికి మహిళలందరూ నేతృత్వం వహిస్తారని ప్రధాని హామీ ఇచ్చారు. దీనిని స్ఫూర్తిగా తీసుకొని మహిళలందరూ ప్రధానికి ధన్యవాదాలు తెలియజేస్తూ ఈరోజు భారతదేశంలో 1000 పైచిలుకు జిల్లాలలో 2కి మారథాన్ వాక్ నిర్వహించారని తెలియజేసారు.

బీజేపీ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు ఉమ్మిడి సుజాత మాట్లాడుతూ మన ప్రధాని నరేంద్ర మోడీ మహిళా

(మిగతా 2లో)

భాజపా రెండో జాబితా.. బుధవారమేనా?

బెంగళూరు: సార్వత్రిక ఎన్నికలు దగ్గరపడుతున్న వేళ అభ్యర్థుల ఎంపికలో భాజపా దూకుడు పెంచింది. ఇప్పటికే 195 మందితో తొలి జాబితాను ప్రకటించిన కమలం పార్టీ.. రెండో విడతపై కసరత్తులు ముమ్మరం చేసింది. వచ్చే బుధవారం నాటికి అభ్యర్థుల రెండో జాబితాను ఖరారు చేసే అవకాశాలున్నట్లు తెలుస్తోంది. ఈమేరకు పార్టీ పార్లమెంటరీ బోర్డు సభ్యుడు, కర్ణాటక మాజీమంత్రి యడియూరప్ప సోమవారం సూచనప్రాయంగా వెల్లడించారు.

"బుధవారం రోజు దిల్లీలో భాజపా హైకమాండ్ నేతృత్వంలో సమావేశం జరగనుంది. దానికి నేను హాజరవుతున్నా. అందులో రెండో జాబితాను ఖరారు చేసే అవకాశాలున్నాయి. అందులో కర్ణాటక అభ్యర్థుల పేర్లూ ఉండొచ్చు. దానిపై చర్చించేందుకే నేను దిల్లీ వెళ్తున్నా. అభ్యర్థుల ఎంపికపై జాతీయ నేతలు తుది నిర్ణయం తీసుకుంటారు. బహుశా మరో రెండు రోజుల్లో జాబితాను ప్రకటించే అవకాశముంది" అని యడియూరప్ప తెలిపారు.

కర్ణాటకలోని మొత్తం 28 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించే అవకాశం ఉందా? అని ప్రశ్నించగా.. 'ఇందులో ఆలస్యం ఉండకపోవచ్చు' అని తెలిపారు. ఇక,

(మిగతా 2లో)

టెట్, టీఆర్టీ పరీక్ష షెడ్యూల్ మార్చండి..

అమరావతి: ఏపీలో జరుగుతోన్న టెట్, టీఆర్టీ పరీక్షలకు సంబంధించి షెడ్యూల్‌ను మార్చాలని ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. పరీక్షల మధ్య 4 వారాల సమయం ఉండాలని, రాత పరీక్ష తర్వాత 'కీ'పై అభ్యంతరాల స్వీకరణకూ సమయం ఇవ్వాలని సూచించింది..

2018లో జరిగిన టెట్, టీఆర్టీ మధ్య తగిన సమయం ఇచ్చారని, ఇప్పుడు మాత్రం హడావిడిగా నిర్వహిస్తున్నట్లుగా ఉందని కోర్టు అభిప్రాయపడింది.

కోర్టులో లొంగిపోయిన సీనియర్ నటి జయప్రద

ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనకు సంబంధించిన రెండు కేసుల్లో పరారీలో ఉన్న మాజీ ఎంపీ, సినీ నటి జయప్రద రాంపూర్ కోర్టులో లొంగిపోయారు. పలుమార్లు నోటీసులు, నాన్ బెయిలబుల్ వారెంట్లు జారీ చేసినప్పటికీ జయప్రద కోర్టు విచారణకు హాజరుకాలేదు. ఫిబ్రవరి 27న ఆమె హాజరుకాలేదు. దీంతో రాంపూర్లోని ఎంపీ/ఎమ్మెల్యే కోర్టు సీఆర్పీసీ ఆర్డర్ 82 జారీ చేసింది. దీనిపై సీనియర్ ప్రాసిక్యూషన్ అధికారి అమర్నాథ్ తివారీ మాట్లాడుతూ జయప్రదపై 2019 ఎన్నికల కోడ్ కేసు రాంపూర్లోని ప్రత్యేక ఎంపీ/ ఎమ్మెల్యే కోర్టు, కెమ్రి పోలీస్ స్టేషన్, స్వర్ పోలీస్ స్టేషన్ల నమోదైందని తెలిపారు.

2019 లోక్ సభ ఎన్నికల తర్వాత జయప్రదపై రెండు కేసులు నమోదు అయ్యాయి. ఎన్నికల సమయంలో రాంపూర్ లో బీజేపీ తరుపున ప్రచారం చేస్తున్న జయప్రద ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనకు సంబంధించినవే. ఎన్నికల కోడ్ అమలులో ఉన్న సమయంలో ఆమె రోడ్డును ప్రారంభించడంతో స్వార్ పోలీస్ స్టేషన్లో ఆమెపై కేసు నమోదైంది. ఈ కేసుల్లో రాంపూర్ జిల్లా కోర్టు ఆమెకు పలుమార్లు సమన్లు జారీ చేసినప్పటికీ ఆమె కోర్టుకు హాజరుకాలేదు.

దీంతో ఆమెపై ఇటీవలే నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేసింది ట్రయల్ కోర్టు. అయినా ఆమె విచారణకు హాజరుకాకపోవడంతో ఉత్తరప్రదేశ్‌లోని రాంపూర్‌లోని ప్రత్యేక కోర్టు ఆమెను పరారీలో ఉన్నట్లు ప్రకటించింది. అయితే ఈ వారెంటును సవాలు చేస్తూ జయప్రద దాఖలు చేసిన పిటిషన్

(మిగతా 2లో)

ప్రజా పోరు రథాన్ని ప్రారంభించిన రవీంద్ర

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖ పార్లమెంట్ జిల్లా ఎస్.కోట నియోజకవర్గం లో వారాది చిరంజీవి యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రజా పోరు యాత్ర రథాన్ని ప్రారంభించిన పార్లమెంటు జిల్లా అధ్యక్షులు రవీంద్ర మేడపాటి ఈ కార్యక్రమంలో విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి శృంగవరపు కోట నియోజకవర్గ ఇన్చార్జి త్రిరంగం ధానేష్, జిల్లా నాయకులు వసంత వర్మ, నియోజకవర్గ కన్వీనర్ ఎలమంచిలి ప్రసాద్, కో కన్వీనర్ చొక్కాకుల అప్పారావు, జిల్లా ఉపాధ్యక్షులు చొక్కాకుల జగదీశ్వరి, ములగపాక త్రినాథ రావు, గోకడ మహేష్, గోవింద్, గణేష్ మొదలగురు పాల్గొన్నారు

రవీంద్ర మేడపాటి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో

(మిగతా 2లో)

సీఎం పర్యటన ప్రాంతాలలో పరిశుభ్రతా చర్యలకై కమిషనర్ ఆదేశాలు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): రాష్ట్ర ముఖ్యమంత్రి విశాఖ నగరానికి 5న విచ్చేయుచున్న సందర్భంగా నగర పరిశుభ్రతా పనులు త్వరితగతిన పూర్తి చేయాలని జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన మధురవాడ ఐటీ సెజ్ హిల్ నెం.3, రాడిసన్ బ్లూ, రుషికొండ, ఎండాడ "ఏ" కన్వెన్షన్ సెంటర్, ఎం వివి సిటీ రోడ్డు నుండి హెలిప్యాడ్ వరకు తదితర ప్రాంతాలలో అదనపు కమిషనర్ కె.ఎస్.విశ్వనాథన్ తో కలిసి పర్యటించారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మధురవాడ ఐటీ సెజ్ హిల్ నెం.3, హెలిప్యాడ్ ప్రాంతం లో విజిటర్స్ కొరకు టెంటు, తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు తో పాటు మొబైల్ టాయిలెట్లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటించే రోడ్డు మార్గాలలో పారిశుధ్య నిర్వహణ, సెంటర్ మీడియన్, రోడ్ల మరమ్మత్తు, విద్యుత్తు, గ్రీనరీ మొదలైన పనులు చేపట్టాలని ఆదేశించారు. మధురవాడలోని "ఏ" కన్వెన్షన్ వద్ద అధికారిక కార్యక్రమానికి ముఖ్యమంత్రి వస్తున్నందున ఆ ప్రాంతాన్ని పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేశారు. పలు ప్రాంతాల్లోని సెంట్రల్ మీడియన్ లోని మొక్కలను ఆకర్షణీయంగా ట్రిమ్మింగ్ చేసి, ఎండిన మొక్కలను తొలగించి

(మిగతా 2లో)

స్పందనకు 226 వినతులు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక జగనన్నకు చెబుదాం (జేకేసీ)లో వచ్చిన అర్జీలు సత్వరమే పరిష్కారం కావాలని జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్ జిల్లా అధికారులను ఆదేశించారు. అర్జీల పరిష్కారంలో ఎటువంటి నిర్లక్ష్యం వహించరాదని, నిర్ణీత కాలవ్యవధిలో నాణ్యమైన పరిష్కారం చూపాలని సూచించారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమం సోమవారం కలెక్టర్ కార్యాలయ వీడియో సమావేశ మందిరంలో జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన ప్రజలు వివిధ సమస్యలపై అర్జీలను సమర్పించారు. వారి నుంచి జేసీ, డీఆర్వో ఇతర అధికారులు వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా అధికారులకు జాయింట్ కలెక్టర్ పలు మార్గదర్శకాలు జారీ చేశారు.

ఇదిలా ఉండగా సోమవారం జరిగిన జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో ప్రజలు వివిధ సమస్యలపై 226 వినతులు సమర్పించారు. అందులో రెవెన్యూ విభాగానికి చెందినవి 72, జీవీఎంసీవి 60, పోలీసు విభాగానికి చెందిన 16, ఇతర విభాగాలకు చెందిన ఫిర్యాదులు 78 ఉన్నాయి.

(మిగతా 2లో)

(మొదటి పేజీ తరువాయిలు)

వయో శ్రీ పథకం ప్రారంభించిన జీవీఎల్

కోరారు.ఈ కార్యక్రమంలో చెరువు రామకోటయ్య , ప్రభుత్వ వయోవృద్ధులు - దివ్యాంగుల సంక్షేమ శాఖ అధికారి జే మాధవి , కార్యక్రమ కోఆర్డినేటర్ రూపాకుల రవికుమార్ , అలీమ్ కో ప్రతినిధులు అంకిత్ , సోమనాథ్ మరియు అధిక సంఖ్యలో లబ్ధిదారులు పాల్గొన్నారు.

మహిళా మోర్చా ఆధ్వర్యంలో నారీ శక్తి వందన్ మారథాన్ ర్యాలీ

సాధికారత లక్ష్యంగా అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టారని, 3 దశాబ్దాలుగా అమలు కానీ 33 % రిజర్వేషన్ అమలుపరిచిన ఘనత నరేంద్ర మోడీ కి దక్కుతుందని అన్నారు. ఒక గిరిజన మహిళను రాష్ట్రపతిగా ఎంపిక చేసిన మోడీ మహిళల ప్రాముఖ్యత పెంచారని అన్నారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కేతినేని సురేంద్ర మోహన్, బీజేపీ సీనియర్ నాయకులు ఎస్ఎంఎస్ ప్రకాష్ రెడ్డి, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి జె.దామోదర్ యాదవ్, బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు వత్సవాయి రోహిణి, బీజేపీ మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు నీలి సుబ్బలక్ష్మి, వాడమోదుల స్పందన, మంజుల, జ్యోతి, భువనేశ్వరి, బిదిశ బోయెడ్ తదితర మహిళా నాయకులు పాల్గొన్నారు.

భాజపా రెండో జాబితా.. బుధవారమేనా?

లోక్‌సభ ఎన్నికలకు కర్ణాటకలో ఎన్డీయే కూటమితో జేడీఎస్ పొత్తు పెట్టుకున్న విషయం తెలిసిందే. అయితే, ఆ పార్టీకి ఎన్ని స్థానాలు కేటాయించనున్నారన్న విషయాన్ని మాత్రం యడియూరప్ప వెల్లడించలేదు. దీనిపై హైకమాండ్ తుది నిర్ణయం తీసుకుంటుందని పేర్కొన్నారు.

గత శనివారం సాయంత్రం దిల్లీలో జరిగిన మీడియా సమావేశంలో భాజపా నేతలు తొలి జాబితాను విడుదల చేసిన విషయం తెలిసిందే. 16 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో 195 మందితో దాన్ని ప్రకటించారు. ముందుగా భావించినట్లే వారణాసి నుంచి ప్రధాని నరేంద్ర మోదీ, గాంధీనగర్ నుంచి అమిత్ షా, లఖ్‌నవూ నుంచి రాజ్‌నాథ్ సింగ్‌లే బరిలోకి దిగుతున్నారు. ఇక, 33 స్థానాల్లో సిటింగ్‌లను తప్పించి కొత్తవారికి అవకాశం కల్పించింది.

కోర్టులో లొంగిపోయిన సీనియర్ నటి జయప్రద

ను ధర్మాసనం కొట్టివేసింది. అనేక నాటకీయాల మధ్య చివరకు ఆమె కోర్టులో లొంగిపోయారు. 1974లో సినీ పరిశ్రమలోకి అడుగుపెట్టింది. 1976లో వచ్చిన భూమి కోసం సినిమాలో ఒక పాట ద్వారా ఆమె తెలుగు తెరకు పరిచయమైంది.

ప్రజా పోరు రథాన్ని ప్రారంభించిన రవీంద్ర

నిర్వహిస్తున్న ప్రజా పోరు యాత్ర కార్యక్రమంలో భాగంగా శృంగవరపుకోట నియోజకవర్గ రథాన్ని ప్రారంభించడం జరిగిందని నియోజకవర్గంలో వాడవాడకు వెళ్లి భారతీయ జనతా పార్టీ చేస్తున్న అభివృద్ధి గురించి కరపత్రాలు పంపిణీ చేసి ప్రజలలో అవగాహన కల్పించి రానున్న ఎన్నికల్లో పార్టీ అభివృద్ధి లక్ష్యంగా పనిచేయడం జరుగుతుందని ఈ రాష్ట్రంలో అమలవుతున్న పథకాలు అన్ని కూడా కేంద్ర ప్రభుత్వాన్ని నిధులతోనే జరుగుతున్నాయని కేంద్రం నిధులు ఇస్తూ అభివృద్ధి చేస్తున్నప్పుడు వేరే ఏ పార్టీకి ఎందుకు ఓట్లు వేయాలని రానున్న ఎన్నికల్లో కమలం గుర్తుకు ఓటు వేసి భారతీయ జనతా పార్టీని గెలిపించాలని తెలియజేయడం జరిగింది.

సీఎం పర్యటన ప్రాంతాలలో పరిశుభ్రతా చర్యలకై కమిషనర్ ఆదేశాలు

వాటి స్థానంలో నూతనంగా మొక్కలు నాటాలని మొక్కల విభాగపు అధికారులను ఆదేశించారు. రోడ్లకు ఇరువైపులా వ్యర్థాలు, భవన నిర్మాణ వ్యర్థాలు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. రాడిసన్ బ్లూ హొటల్ లోని సభా వేదికను పరిశీలించి ఎటువంటి లోటుపాట్లు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.

ఈ పర్యటనలో జీవీఎంసీ అదనపు కమిషనర్లు డాక్టర్ వై.శ్రీనివాసరావు, ఎస్.ఎస్.వర్మ, డాక్టర్ వి.సన్యాసిరావు, ప్రధాని ఇంజనీరు రవికృష్ణంరాజు, పట్టణ ప్రణాళిక అధికారి సురేష్, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్ కుమార్, డిడిహెచ్ దామోదరావు, కార్యదర్శి నల్లనయ్య, పర్యవేక్షక ఇంజనీర్లు కె.వి.ఎన్ రవి, వినయ్ కుమార్, వేణుగోపాలరావు, శాంసన్ రాజు, జోసల్ కమిషనర్లు, అసిస్టెంట్ మెడికల్ ఆఫీసర్, అసిస్టెంట్ సిటీ ప్లానర్లు, కార్యనిర్వహక ఇంజనీర్లు, ఇతర జీవీఎంసీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సోమవారం స్పందనకు 226 వినతులు

కార్యక్రమంలో రెవెన్యూ అధికారి కె. మోహన్ కుమార్, డి.ఎల్.డి.ఓ పూర్ణిమా దేవి, రెవెన్యూ, జీవీఎంసీ, పోలీసు, ఇతర శాఖలకు చెందిన జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

కేజీహెచ్‌లో అభివృద్ధి పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): కింగ్ జార్జ్ ఆసుపత్రిలో చేపట్టిన అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ డా.ఎ. మల్లికార్జున సోమవారం ఉదయం పరిశీలించారు. చిన్న పిల్లల అవసరాల నిమిత్తం ఆధునికీకరిస్తున్న జనీయూ వార్డులో జరుగుతున్న పనులను పరిశీలించిన ఆయన రెండు రోజుల్లో వార్డు అందుబాటులోకి వచ్చేయాలని పెండింగ్ పనులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అక్కడ కల్పిస్తున్న మౌలిక వసతులు, ఇతర సదుపాయాలపై వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆధునిక పనులతో కూడిన వార్డు అందుబాటులోకి వస్తే చిన్నారులకు మరిన్ని మెరుగైన సేవలు అందుబాటులోకి వస్తాయని ఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం కేజీహెచ్ ఓపీ గేట్ వద్ద జరుగుతున్న అర్చ్ నిర్మాణ పనులను పరిశీలించి అధికారులకు తగిన సూచనలు చేశారు.

ఆయన వెంట కేజీహెచ్ సూపరింటెండెంట్ డా. అశోక్ కుమార్, ఆంధ్రా మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ బుచ్చిరాజు, ఏపీఎంఎస్ఐడీసీ ఈఈ నాయుడు, పీఎంఆర్డీఏ అధికారులు తదితరులు ఉన్నారు.

అవంతి గెలుపే కై మేము సిద్ధం - మా బూతు సంసిద్ధం అంటున్న వైసిపి సైన్యం

పద్మనాభం, (విశాఖ సమాచారమ్): రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలతో భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు అయిన గౌ ముత్తంశెట్టి శ్రీనివాసరావు అధ్యక్షులో భీమిలి మండలం అన్నవరం బూత్ లెవెల్ ఏజెంట్ లతో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది.

కార్యక్రమం లో భాగంగా ఎలక్షన్ కోసం క్యాడర్ లో జోష్ నింపేందుకు వైసిపి పార్టీ గీతాలు పై క్యాడర్ నృత్యాలు తో హోరెత్తించారు.

అనంతరం అవంతి రాబోయే ఎన్నికల్లో భీమిలి లో వైసిపి గెలుపుకై మీరంతా సిద్ధమా అని అడుగగా క్యాడర్ మొత్తం సంసిద్ధం అని ముక్తకంఠంతో పలికి రావాలి జగన్ కావాలి అవంతి అంటూ నినాదాలతో హోరెత్తించారు.

అనంతరం అవంతి గ్రామ వార్డు స్థాయి బూత్ ఏజెంట్ లతో మాట్లాడి విది విధానాలు పై అవగాహన కల్పించడం జరిగింది.

కార్యక్రమం లోభాగంగా అవంతి బూత్ ప్రెసిడెంట్ లు ఏజెంట్ లతో మాట్లాడుతూ ఈ నాలుగున్నర ఏళ్ళలో కులం మతం ప్రాంతం పార్టీ చూడకుండా ఎలాంటి వివక్ష చూపకుండా పైసా కూడా లంచం లేకుండా సచివాలయ వాలంటీర్ వ్యవస్థ ద్వారా నేరుగా అర్హత ఉన్న ప్రతీ ఒక్కరకు సంక్షేమ పథకాలు అమలు చేయడం తో పాటు మునుపెన్నడూ లేని విధంగా అభివృద్ధి ని చేసి చూపామని మనకంటూ ఉన్నది దేవుడి దయ ప్రజాబలం కనుక మనం ప్రజలకు అయితె మంచి సేవలు అందించడం జరుగుతుంది కానీ వాటిని ప్రజలకు ప్రచారం చేసుకోలేక పోతున్నాం కనుక ప్రతీ గడపలో ఏదో ఒక పథకం అందించాం కనుక ప్రజల మధ్యకు మీరే క్యాంపెయినర్లు లా వెళ్ళి వారికి మనం చేసిన మందితో పాటు మరల వైసిపి ప్రభుత్వం రాకపోయినా జగనన్న సీఎం కాకపోయినా భీమిలి లో యంయల్ఏ రాకపోయినా గత ప్రభుత్వాలు పాలనలో ఉన్న లంచాలు పార్టీ చూసి పథకాలు అమలు చేసే విధానం.ప్రభుత్వ అధికారులు కార్యాలయాలు చుట్టూ కాళ్ళు అరిగేలా తిరిగే పరిస్థితి పస్తుందని,వాలంటీర్ వ్యవస్థ ను తీసేస్తారని,ఇప్పుడు అందిస్తున్న సంక్షేమ పథకాలు తీసేస్తారని వివరించి.మళ్ళీ జగనన్న అందించే సుపరిపాలన కావాలంటే మళ్ళీ ప్రాన్ గుర్తు పై ఓటేసి భీమిలి లో వైసిపి ని గెలిపించాలని ప్రతీ ఒక్కరు బాధ్యత తో పని చేయాలని పిలుపునిస్తూ మాట్లాడారు.

ఈ కార్యక్రమంలో భీమిలి మండలం - జివియంసి భీమిలి జోన్ 1,2,34, వార్డు వైసిపి శ్రేణులు - బూత్ లెవెల్ ఏజెంట్ లు పాల్గొన్నారు.

పవనన్న ఆశయాలకు అనుగుణంగా ప్రజా సేవ చేస్తా!

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): జనసేన అధ్యక్షులు కొణిదెల పవన్ కళ్యాణ్ ఆశయాలకు, ఆదేశాలకు అనుగుణంగా విశాఖ దక్షిణ నియోజక వర్గంలో శక్తి వంచన లేకుండా పని చేస్తానని విశాఖ దక్షిణ నియోజకవర్గ జనసేన సీనియర్ నాయకులు డాక్టర్ కందుల నాగరాజు పేర్కొన్నారు. సోమవారం ఆయన విశాఖ దక్షిణ నియోజక వర్గంలోని 29, 31, 36వ వార్డుల ప్రజలకు రానున్న వేసవి కాలం కోసం గొడుగులను పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ ఉదాత్తమైన ఆశయాలతో రాజకీయాల్లో నూతన ఒరవడి సృష్టించడం కోసం రాజకీయ పార్టీ పెట్టి రాజకీయ అరంగేట్రం చేసిన పవనన్నకు రానున్న ఎన్నికల్లో ప్రజలంతా ఏక పక్షంగా అండగా నిలబడితే రాష్ట్ర రాజకీయాల్లో సమూల మార్పులు సంభవించి రాష్ట్ర రూపు రేఖలే మరిపోతా యన్నారు. ఆ రోజు కోసం మనమంతా వేయి కళ్లతో ఎదురు చూస్తున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో దక్షిణ నియోజకవర్గ జనసేన యువ నాయకులు కందుల బదరీ నాథ్, కందుల కేదార్ నాథ్, గాజుల శ్రీను, వెంకటేష్, సపీన్, రాజు, వీరయ్య, జనసేన వీరమహిళలు కుమారి, దుర్గ, హేమ, లలిత, దేవి, మణి తదితరులు హాజరై గొడుగులు పంచి పెట్టారు.

రైలు ఢీకొన్న ఘటనలో వృద్ధుడు మృతి

యలమంచిలి, (విశాఖ సమాచారమ్): యలమంచిలి రైల్వే స్టేషన్ సమీపంలో ఆదివారం నాడు యల్లపు దాసు (71) అనే వృద్ధుడు రైలు బండి కింద మృతి చెందినట్లు తుని రైల్వే సబ్ ఇన్స్పెక్టర్ అబ్దుల్ మారుఫ్ తెలిపారు.ఈ ఘటనపై ఆయన తెలిపిన వివరాల ప్రకారం యలమంచిలి మండలం జంపపాలెం గ్రామానికి చెందిన యల్లపు దాసు (71) పొలంలో తన వ్యవసాయ పనులు ముగించుకుని సాయంత్రం తిరిగి వచ్చుటకు అటుగా వస్తున్న రైలు బండిని గమనించకుండా ట్రాక్ దాటుతుండగా అనకాపల్లి నుంచి యలమంచిలి వైపు వెళ్తున్న రైలు ఢీకొట్టినట్టు ఆయన తెలిపారు. పోస్టుమార్టం అనంతరం సోమవారం వృద్ధుడు మృతదేహాన్ని బంధువులకు అప్పగించినట్లు ఎస్సై తెలియజేశారు.

కాకినాడ వెళ్లి పెన్షన్ అందించిన వాలంటీర్ రామలక్ష్మీ

యలమంచిలి, (విశాఖ సమాచారమ్): మండలంలోని రేగుపాలెం గ్రామ పంచాయతీకి చెందిన వలంటీర్ కొల్లి రామలక్ష్మి తన క్లస్టర్ లో గల పిల్లి అప్పలనర్సు అనే వృద్ధురాలు తన అనారోగ్య కారణాలతో కాకినాడ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండడంతో సోమవారం నాడు వాలంటీర్ లక్ష్మి అక్కడికి వెళ్లి వృద్ధురాలికి పింఛన్ అందించారు.ఈ విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ రాజాన మహాలక్ష్మి శ్రీను, గ్రామస్తులు ఆమెను అభినందించారు.

జనసేన పార్టీలోకి వలసల జోరు

రాంబిల్లి, (విశాఖ సమాచారమ్): మండల కేంద్రంలో హరిపురంలో గల నియోజకవర్గ జనసేన పార్టీ ప్రధాన కార్యాలయంలో సోమవారం నాడు మండలానికి చెందిన రాజుకోమూరు గ్రామం నుంచి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కర్రి నాయుడు, నూరిశెట్టి గోవింద, కర్రి చిన్నబ్బాయి, నూరిశెట్టి నూకరాజు, వారితోపాటు 20 మంది జనసేన పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వీరికి జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి యలమంచిలి నియోజకవర్గ ఇన్చార్జ్ నుందరపు విజయ్ కుమార్ కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలోకి చేరిన వారు మాట్లాడుతూ జనసేన పార్టీలో చేరడం ఎంతో ఆనందంగా ఉందని రాజుపేట గ్రామంలో తెలుగుదేశం పార్టీతో కలిసి జనసేన పార్టీ కష్టపడి ఉమ్మడి అభ్యర్థి నుందరపు విజయ్ కుమార్‌ను అత్యధిక మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలిపించుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో అచ్యుతాపురం మండల జనసేన పార్టీ అధ్యక్షులు, రాంబిల్లి మండల పార్టీ ఇంచార్జ్ బయలపూడి శ్రీరామ్ దాసు, జన సైనికులు తదితరులు పాల్గొన్నారు.

పంచాంగం

మంగళవారం 05-03-2024
శోభకృత్ నామ సంవత్సరము
ఉత్తరాయణం ,శిశిర ఋతువు
మాఘ మాసం

తిథి	: బ. దశమి రా. 01.28
నక్షత్రం	: మూల ఉ. 11.23
వర్జ్యం	: ఉ. 09.47 ల 11.21

చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేస్తున్న పద్మనాభం ఎంపీపీ కే రాంబాబు

పద్మనాభం, (విశాఖ సమాచారమ్): పల్స్ పోలియో కార్యక్రమం పద్మనాభ మండలంలో ఆదివారం రేపిడి పిహెచ్చి ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభమై అన్ని గ్రామ పంచాయతీలో ఉన్న చిన్నారులకు 43 బూతులను ఏర్పాటు చేసి సతశాతం లక్ష్యంగా తీసుకొని 3292 మంది పిల్లలకు 86 హౌస్ టీములు లు ఏర్పాటు చేసి ఇంటింటికి వెళ్లి విధంగా సిబ్బందిని ఏర్పాటు చేసి విజయవంతం అయ్యేటట్టు పల్స్ పోలియో ఏర్పాట్లను వైద్య అధికారులు చేశారు పద్మనాభ ఎంపీపీ కే రాంబాబు మధ్ది గ్రామంలో గ్రామంలో పల్స్ పోలియో చుక్కలు వేయగా అన్ని పంచాయతీల్లో ఉన్న సర్పంచులు అధికారులు పల్స్ పోలియో చుక్కలు చిన్నారులకు వేసి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు ఈ కార్యక్రమంలో పద్మనాభం మండల వైయస్సార్ పార్టీ అధ్యక్షులు కే లక్షణ పాల్గొన్నారు.

"స్పందన" కార్యక్రమానికి 47 ఫిర్యాదులు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): సోమవారం పోలీసు స్పందన కార్యక్రమానికి 47 ఫిర్యాదు లలో ఆస్తి తగాదాలు, కుటుంబ కలహాలు టీటంగ్ తదితర ఫిర్యాదులు అందాయి. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక "స్పందన" కార్యక్రమంలో భాగంగా జిల్లా అదనపు ఎస్పీ పి సత్యనారాయణ రావు నేరుగా ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి, ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొని, వారి సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించారు.ఫిర్యాదు దారులు సమస్యలను అదనపు ఎస్పీ ముందు స్వేచ్ఛగా విన్నవించుకోగా, సానుకూలంగా స్పందించి, సంబంధిత పోలీసు అధికారులతో మాట్లాడి సత్వర న్యాయం అందించేలా కృషి చేయాలని, బాధితులకు చట్ట పరిధిలో తక్షణ న్యాయం అందించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

కన్నుల పండువగా బావనా ఋషీ స్వామి వారి కళ్యాణం

యలమంచిలి, (విశాఖ సమాచారమ్): భావన ఋషీ స్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని సోమవారం కనుల పండువగా నిర్వహించారు. యలమంచిలి ధర్మవరంలో వేలి ఉన్న భావన ఋషి భద్రావతి దేవి కళ్యాణ మహోత్సవ ఆలయంలో స్వామి వారి కళ్యాణాన్ని నూతన దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ శూలల మహోత్సవం, భక్తులు చేసిన నృత్యాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. కళ్యాణమనంతరం గ్రామ పురవీధులల్లో స్వామి వారి మూర్తిని ఊరేగించారు. ఈ ఊరేగింపులో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.పలువురు పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

విశాఖ సమాచారమ్
మంగళవారం 05-03-2024

అలవాట్లు

అలవాట్లు మనిషిని పట్టిస్తాయి. అంతే కాదు బంధిస్తాయి, బానిసని కూడా చేస్తాయి. అలవాటుకి ప్రయత్నం అవసరం లేదు. అలవాటు రెండవ స్వభావం అని చెప్పవచ్చు. స్వభావం లాగానే అలవాటుని కూడా అధిగమించటం చాలా కష్టం. అది ఎంతగా వంటపట్టిపోతుందంటే దాన్ని విడిగా గుర్తించటం కూడా కుదరదు. నిజానికి అది పుట్టుకతో వచ్చింది కాదు. తరవాత పెంపొందించుకున్నది.

అలవాట్లు మనిషిని పట్టిస్తాయి. అంతే కాదు బంధిస్తాయి, బానిసని కూడా చేస్తాయి. అలవాటుకి ప్రయత్నం అవసరం లేదు. అలవాటు రెండవ స్వభావం అని చెప్పవచ్చు. స్వభావం లాగానే అలవాటుని కూడా అధిగమించటం చాలా కష్టం. అది ఎంతగా వంటపట్టిపోతుందంటే దాన్ని విడిగా గుర్తించటం కూడా కుదరదు. నిజానికి అది పుట్టుకతో వచ్చింది కాదు. తరవాత పెంపొందించుకున్నది.

పెరిగిన భౌగోళిక, ఆర్థిక, సాంఘిక, రాజకీయ, పరిస్థితులు, వాతావరణం, మనుషులు, మత విశ్వాసాలు మొదలైన ఎన్నో అంశాలు ఒక అలవాటు ప్రబలటానికి దోహదం చేస్తాయి. అవే పరిస్థితుల్లో ఉన్న మరొక వ్యక్తికి అది కాక మరొక అలవాటు ఉండవచ్చు. దీనికి వ్యక్తి స్వభావం కారణం అవుతుంది. అంటే, వ్యక్తి సహజ స్వభావం, పరిస్థితుల ప్రభావాల సమాహారంగా అలవాట్లు ఏర్పడుతాయి.

ఆ అలవాటు తెచ్చి పెట్టుకున్నది అని గుర్తించటం ఉండదు. అది సహజ లక్షణం అనే భ్రమలో ఆ వ్యక్తి మాత్రమే కాదు, చుట్టుపక్కల వారు కూడా ఉంటారు. అలవాటు ఎట్లా ఏర్పడిందో గుర్తించటం చాలా కష్టం. దానిని మానుకోటం మాత్రం కష్టం. ముందు అది మంచిది కాదు అని గుర్తించాలి, తరవాత మానాలి అనే సంకల్పం ఉండాలి. ఆ పైన ప్రయత్నం చేయాలి. మొదటిదే చాలా కష్టం. ఎందుకంటే మనిషికి తనని తాను సమర్థించుకోటం అన్నది సహజంగా ఉంటుంది. అలవాటై పోయింది అనటం అలవాటుగా మారింది.

ఇంతకీ అలవాటు అంటే? అలవాటు అలవాటు. అంటే, సముద్రంలో అల ఎంత సహజంగా పైకి ఎగసి, అంతే వేగంగా ఎటువంటి ప్రయత్నం, శ్రమ లేకుండా పడుతుందో అంత తేలికగా హాయిగా జరిగిపోయేది. దానిని ప్రత్యేకంగా గుర్తించటం కూడా ఉండదు. అలవాటు అన్నది ఎంత బలంగా ఉంటుందంటే దానిని మానటం చాలా కష్టం. బలవంతంగా మానే వాతావరణం కల్పిస్తే గిజగిజ లాడిపోతారు. అందులోనూ దురలవాట్లు అయితే మరీనూ. పిచ్చిగా ప్రవర్తించటం, అవతలి వారికి పిచ్చెక్కేట్టు ప్రవర్తించటం లేదా ఆత్మహత్యలకి పాల్పడటం చూస్తూనే ఉన్నాం.

అదే మంచి అలవాటు అయితే ఇబ్బంది పడతారు కాని, ఉన్న పరిస్థితుల్లోనే సద్దుకునే ప్రయత్నం చేస్తారు. కాని, గిజగిజలాడరు. ఉదాహరణకి రోజూ ఒక సమయానికి ధ్యానమో, పూజో చేసుకునే అలవాటు ఉన్నవారు ఎప్పటిలాగా వీలుకాకపోతే ఉన్నంతలో ఎవరికీ ఇబ్బంది కలగకుండా తమ పని పూర్తి చేసుకుంటారు. పుస్తకాలు చదివే అలవాటు ఉన్నవారు ఎక్కడ ఉన్నా, ఎంత మంది మధ్య ఉన్నా, ఇతరులని ఇబ్బంది పెట్టకుండా పుస్తకం పట్టుకుని కూర్చొంటారు. కొంతమంది త్వరగా దేనినైనా అలవాటు చేసుకుంటారు. వీరి అలవాట్లని మార్చటం అంత కష్టం కాదు. కొత్త అలవాట్లని తేలికగా చేసుకోగలరు కనుక మంచివి అలవాటు చేస్తే సరే! కొంతమందికి ఏది అలవాటు కావటం అన్నదే ఉండదు. వీళ్ళలో ప్రమాదం ఏమంటే మంచివి, పనికి వచ్చే అలవాట్లు కూడా ఉండవు.

మనిషి జీవితం చాలావరకు అలవాటుగా సాగుతుంది. కొంతమందిని ఈ విధంగా ఎట్లా బతుకుతున్నావు? అని అడిగితే అలవాటయి పోయింది అంటారు. చిన్నప్పటినుంచి ఏది అలవాటు చేస్తే అదే అలవడుతుంది. రుచులు కూడా అలవాటు వల్లనే కలుగుతాయట! చిన్నతనం నుండి కారం తినటం అభ్యాసం చేస్తే అదే అలవాటు అవుతుంది. ఎప్పుడు తినని వారికి నోరు మంట పుడుతుంది. ఒక్కొక్కప్రాంత వారు ఒక్కొక్క ఆహారాన్నీ ఇష్టపడటానికి కారణం ఇదే. అభిరుచులు కూడా అంతే! సాధారణంగా చేదు ఇష్టం ఉండదు ఎవరికీ. కాని నెమ్మదిగా అలవాటు చేసుకుని వదల లేని స్థితికి వచ్చింది సమాజం. కాఫీ, టీ, శీతల పానీయాలు ఇత్యాదులు. మొదటిసారి గొంతు దిగవు. ఆ తరువాత వదలవు. ధూమపానం, మద్యపానం సంగతి సరే సరి.

పీవీ జీవితం ప్రయోగశాల వంటిది : జీవీఎల్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): మాజీ ప్రధాని పీవీ నరసింహారావు ప్రజ్ఞాశాలని ఆయన జీవిత చరిత్ర ప్రస్తుత,భావితరాలకు మరింతగా తెలియాలని, తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వాలు ఆయన పేరిట స్మారక భవనాలు నిర్మించాలని ఇందుకు వైజాగ్ బ్రాహ్మణ్ వెల్ఫేర్ సొసైటీ కృషి చేయాలని రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నరసింహారావు కోరారు. పీవీ నరసింహారావుకు కేంద్ర ప్రభుత్వం భారతరత్న పురస్కారం ప్రకటించిన నేపథ్యంలో ఆదివారం వైజాగ్ బ్రాహ్మణ్ వెల్ఫేర్ సొసైటీ కన్వీనర్ పి. వి. నారాయణ అధ్యక్షతన హోటల్ దసపల్లాలో నిర్వహించిన నాలుగు మంచి మాటలు కార్యక్రమంలో జీవీఎల్ మాట్లాడుతూ పి.వి. నరసింహారావు జీవితం ఒక ప్రయోగశాల వంటిదని కేంద్ర ప్రభుత్వంలో ఆయన నిర్వహించిన శాఖలు ఇంకెవరూ చేపట్టలేదని ఈనాటి తరానికి ఆయన చరిత్ర తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. భారతదేశం హిందూ దేశం అయినప్పటికీ లౌకిక భావాలు కలిగిన పీవీ నరసింహారావు ఈ దేశ ప్రధానిగా ఆర్థిక సంస్కరణలు అమలు చేసి దేశాన్ని సమౌన్నతమైన స్థానంలో నిలిపారని కొనియాడారు. సుప్రీంకోర్టు డిజిగ్నేటెడ్ సీనియర్ న్యాయవాది డి. వి. ఎస్. ఎస్ సోమయాజులు మాట్లాడుతూ 1991లో దేశం సంక్షోభంగా ఉన్న సమయంలో ప్రధాని పదవి చేపట్టిన పీవీ నరసింహారావు న్యూక్లియర్ మరియు ఆర్థిక శక్తిని దేశానికి అందించారని చెప్పారు. పోక్రాన్ పరీక్షలు విషయమై అప్పటి ప్రధాని వాజ్పేయికి తెలియజేసి ఆ పరీక్షలు నిర్వహించేలా చేశారని భారతదేశం ఈ స్థాయిలో ఉందంటే అందుకు పీవీ నరసింహారావు ఆలోచనలే కారణమని అన్నారు.పివి మనుమడు ఎస్.వి.సుభాష్ మాట్లాడుతూ ఎప్పుడు ఏ పని చేయాలో పివికి తెలుసని వెనుకబడిన తరగతులను రాజకీయాల్లో ప్రోత్సహించిన పాలనాదక్షుడన్నారు. ఎటువంటి ఇబ్బందులు లేకుండా దేశాన్ని ఆర్థికంగా ఉన్నతమైన స్థానంలో నిలిపిన గొప్ప మేధావని, మానవ సంబంధాలకు ప్రాణం పోసిన తాత్వికుడన్నారు.రాజ్యసభ మాజీ సభ్యులు డాక్టర్ యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ మాట్లాడుతూ పీవీ మహోన్నతమైన వ్యక్తని భారతజాతికి ఆరాధ్య దైవం అన్నారు.తన సొంత భూమి 800 ఎకరాలు దళితులకు ధారాదత్తం చేసి భూ సంస్కరణలు అమలు చేసి చరితార్థుడయ్యారని పేర్కొన్నారు. ప్రొఫెసర్ ప్రసన్న కుమార్ మాట్లాడుతూ పీవీ నరసింహారావు మితభాషి అని పివికి భారతరత్న పురస్కారం ప్రకటించిన ప్రధాని నరేంద్ర మోడీ ఆంధ్రులకు అభిమానధనులయ్యారని చెప్పారు.న్యాయవాది కె.వి రామ్మూర్తి మాట్లాడుతూ తెలుగుజాతి ముద్దుబిడ్డ పీవి అన్నారు. సాహిత్యవేత్తగా,గొప్ప మేధావిగా పేరొందారని ఆయన స్థితప్రజ్ఞుడని, రాజకీయ రుషి అన్నారు. సెంచురియాన్ యూనివర్సిటీ కులపతి ప్రొఫెసర్ జి.ఎస్.ఎన్ రాజు మాట్లాడుతూ దేశంలో సంస్కరణ అమలు చేసి మూడు ట్రిలియన్ డాలర్లను పోగొనిన ఆర్థిక శాస్త్రవేత్త పివి అన్నారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాజీ ఎమ్మెల్సీ గిడుగు రుద్రరాజు బ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ చైర్మన్ సీతంరాజు సుధాకర్,యువనేత ప్రోణంరాజు శ్రీవత్సవ, కెజిహెచ్ డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ ఐ. వాణి ప్రసంగించారు. ఈ సందర్భంగా వైజాగ్ బ్రాహ్మణ్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు కావూరి చరణ్ కుమార్,కన్వీనర్ పి. వి. నారాయణలు పి. వి. మనుమడు ఎన్వీ సుభాష్ కు జ్ఞాపికను జీవీఎల్ చేతుల మీదుగా అందజేశారు ఈ కార్యక్రమంలో వైజాగ్ బ్రాహ్మణ్ వెల్ఫేర్ సొసైటీ ప్రతినిధులు న్యాయవాది నరసింహ మూర్తి, హనుమంతరావు, నందూరి సుబ్రహ్మణ్యం, అరుణ్ కుమార్ నాగభూషణం, రామభద్రుడు, శర్మ రామకృష్ణ, కార్పొరేటర్ రాపర్తి కన్నా తదితరులు పాల్గొన్నారు.ముందుగా పీవీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

పద్మనాభం మండలంలో బిజెపి ఆధ్వర్యంలో గ్రామ పరిక్రమ యాత్ర

పద్మనాభం, (విశాఖ సమాచారమ్): భారతీయ జనతా పార్టీ దేశ వ్యాప్తంగా జాతీయ అధ్యక్షులు జే.పి.నడ్డా ఆదేశాలు మేరకు,రాష్ట్ర కిసాన్ మోర్చ అధ్యక్షులు చిగురుపాటి కుమార్ స్వామి పిలుపు గ్రామ పరిక్రమ యాత్ర భీమిలి నియోజక వర్గంలో పద్మనాభం మండలంలో విశాఖ జిల్లా కిసాన్ మోర్చ అధ్యక్షులు పి. వి.ప్రసాదరావు పట్నాయక్ అధ్యర్యం లో పద్మనాభం నుంచి రెడ్డి పల్లి,రేవిడి గ్రామాలలో కేంద్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చే పథకాలు గురించి వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మహంతి అప్పల రమణ (క్రేను) మాట్లాడుతూ కిసాన్ సమ్మాన్ నిధి నేరుగా రైతులు ఖాతాలలోకి ఇచ్చిన ప్రభుత్వం అని,ఫసల్ భీమా యోజన ఫేటీ భచావ్ ఫేటీ పడావ్ ఇలా అనేకమైన గ్రామలలో వున్నవాళ్లకు అన్ని వర్గాల వారికి అందిస్తున్నటు నరేంద్ర మోధీ ప్రభుత్వం రావాలి అని దేశ ప్రజలంతా కోరుకొంటున్నారని మాట్లాడారు.రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ఉప్పాడ అప్పారావు మాట్లాడుతూ దేశం అంతా 3 వ సారి మళ్ళీ మోడీ ప్రధాని గా రావాలి అని మన దేశ ప్రజలు తో పాటు మన రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నారు,జిల్లా కిసాన్ మోర్చప్రధాన కార్యదర్శి పొ ట్నూరు వెంకట కృష్ణ రావు మాట్లాడుతూ జిల్లా కిసాన్ మోర్చ అధ్యక్షులు పి.వి.వి. ప్రసాదరావు పట్నాయక్ అధ్యర్యంలో కిసాన్ క్రెడిట్ కార్డులు, భీమిలి నియోజకవర్గం లో మహిళల అందరికి ప్రధానమంత్రి ఉజ్జల గ్యాస్ కనెక్షన్లు యోజన పథకం ఉచితంగా గ్యాస్ కనెక్షన్లు అందరికీ ఇప్పించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సంబంధించిన కరపత్రాలు అన్ని గ్రామలలో పంపడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు సారిక ప్రకాశ్, పాల మండల ప్రధాన కార్యదర్శి పాలూరు కృష్ణారావు,యువ మోర్చ అధ్యక్షులు హంస మహేష్,పాల పసర పరేదేష్ కిసాన్ మోర్చ మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కొత్త హెక్టార్ వేరియంట్లు ప్రవేశపెట్టిన ఎంజి మోటార్ ఇండియా

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): భారతదేశపు మొట్టమొదటి ఇంటర్నెట్ ఎస్ యూవి- ఎంజి హెక్టార్లో రెండు కొత్త వేరియంట్లను విడుదల చేస్తున్నట్లు ఎంజి మోటార్ ఇండియా ప్రకటించింది. స్టైల్ ప్రో, సెలెక్ట్ ప్రో అనే పేర్లు కలిగిన ఈ కొత్త వేరియంట్లు భద్రత డ్రైవింగ్ సౌలభ్యంతో పాటు అనేక సరికొత్త ఫీచర్లను, సర్వోత్కృష్టమైన సాంకేతికతను కలిగి ఉన్నాయి. చూడగానే ఆకర్షించే బయట లోపలి భాగాలను ఈ విభాగంలో అత్యుత్తమమైన విశిష్టతలు మరియు విలక్షణమైన డిజైన్ అంశాలతో ప్రామాణికీకరించడం జరిగింది, ఎంజి హెక్టార్ ఇప్పుడు రూ.13.99 లక్షల (ఎక్స్ షోరూమ్) ఆకర్షణీయమైన ధరతో ప్రారంభమవుతుంది.

తన డ్యూయల్ స్క్రీన్ పనోరమిక్ సన్రూఫ్" లాంటి ఈ తరగదిలోను అత్యుత్తమమైన అంశాలను కలిగి ఉన్న ఎంజి హెక్టార్ తమ వాహనాలలో సాంకేతికతను, అత్యుత్తమ పనితీరును ఇష్టపడే ఎసుని భావి కొనుగోలుదారులకు గొప్ప విలువైన విలువైన ఆవిష్కరణ కొత్త వేరియంట్లు స్టైల్ ప్రో మరియు సెలక్ట్ ప్రో రెండూ భారతదేశపు అతిపెద్ద 14-అంగుళాల హే పోర్టెయిట్ ఇన్ఫోటైన్మెంట్ సిస్టమ్ రెండూ వైర్లెస్ యాపిల్ కార్లే & ఆండ్రాయిడ్ ,వైర్లెస్ ఫోన్ ఛార్జర్తో కలిసి అత్యుత్తమ ఇన్-కార్ ఇన్ఫోటైన్మెంట్ అనుభవాన్ని అందిస్తాయి.

ప్రతి వేరియంట్ సౌలభ్యం, అధనాతన సాంకేతికత, ఎకనామిక్ డిజైన్ సామరస్యమైన సమ్మేళనాన్ని అందించడం ద్వారా ఈ రంగంలో సరికొత్త ప్రమాణాలను నెలకొల్పింది. మీ మార్కెట్ పరిశోధన, పారిశ్రామిక విశ్లేషణ, వినియోగదారుల ఫీడ్బ్యాక్ లలోని లోతైన అంశాలను పరిగణనలోకి తీసుకొని ఈ రెండు సరికొత్త వేరియంట్లను మేము ప్రవేశపెట్టడం అనేది అత్యున్నతమైన డ్రైవింగ్ అనుభవాన్ని, పనితీరును, పవర్ను అందించడానికి, తద్వారా ఎసువిలను కోరుకొనేవారికి సేవలు అందించడానికి మాకున్న అంకితభావాన్ని ఇది చాటి చెబుతోంది" అని ఎంజి మోటార్ ఇండియా డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ గౌరవ్ గుప్తా తెలిపారు.

బ్రాండ్ యొక్క సరికొత్త ప్రచారకర్త గా లేడీ సూపర్స్టార్ నయనతారను పరిచయం చేసిన స్టైస్

ఇండియా, (విశాఖ సమాచారమ్): వేసవి, 2024లో సంచలనం సృష్టిస్తున్న స్టైస్ ఈరోజు తమ తాజా బ్రాండ్ అంబాసిడర్గా దిగ్గజ నటి నయనతారను నియమించినట్లు బ్లాక్బస్టర్ ప్రకటన చేసింది. నయనతారతో కలిసి, స్టైస్ మామిడి పండు ప్రియులకు ప్రముఖ పానీయంగా దాని స్థితిని పునరుద్ఘాటిస్తూ, ప్రేక్షకులతో దాని అనుబంధాన్ని బలోపేతం చేసుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది.

సంవత్సరాలుగా, పరిపూర్ణమైన మరియు అత్యంత దగ్గరగా మీ మామిడి కోరికలను తీర్చడానికి సమానమైనదిగా దేశవ్యాప్తంగా స్టైస్ తన స్థానాన్ని సుస్థిరం చేసుకుంది. మరోవైపు, నయనతార భారతీయ సినిమాలో విమర్శకుల ప్రశంసలు పొందిన నటీమణులలో ఒకరిగా తన స్థానాన్ని సుస్థిరం చేసుకుంది, 'లేడీ సూపర్ స్టార్' గా అభిమానులు ఆమెను ముద్దుగా పిలుస్తారు. సమ్మర్ సీజన్కు మరింత ఆహ్లాదకరమైన మరియు ఉల్లాహాన్ని జోడించే వాగ్దానంతో, స్టైస్ ఈ కొత్త భాగస్వామ్యం మరియు మనోహరమైన కథనాలను అందించడంలో ముందు వరుసలో కొనసాగుతోంది, ఎందుకంటే ఈ వేసవిలో బ్రాండ్ కొత్త ప్రచారాన్ని ఆవిష్కరించనుంది.

స్టైస్ యొక్క నూతన ప్రచారకర్తగా తెరపైకి రావడంపై తన సంతోషాన్ని నటి నయనతార పంచుకుంటూ, "స్టైస్ కుటుంబంలో భాగమైనందుకు మరియు ఈ ఐకానిక్ బ్రాండ్ వారసత్వానికి తోడ్పాటు అందిస్తున్నందుకు నేను థ్రిల్గా ఉన్నాను. తమ చిరస్మరణీయ ప్రచారాలకు ప్రసిద్ధి చెందిన ఈ బ్రాండ్ యొక్క రాబోయే ప్రాజెక్ట్లలో నేను భాగం కావడానికి ఆసక్తిగా ఉన్నాను. కొత్త ప్రచారం నా అభిమానులను స్టైస్ యొక్క సంతోషకరమైన ప్రపంచంలో ప్రత్యేకమైన మరియు ఆకర్షణీయమైన రీతిలో ఆకట్టుకుంటుందని నేను ఆశిస్తున్నాను" అని అన్నారు.

జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చర్చావేదిక

కాకినాడ, (విశాఖ సమాచారమ్): కాకినాడ ఎస్.వి.మనోర్ హోటల్ కన్వెన్షన్ హాల్ నందు " కాస్మోపాలిటన్ సొసైటీ డైలాగ్ ఆన్ ప్రజెంట్ సొసైటీ అనే పేరుతో జన విజ్ఞాన వేదిక సభ్యులు కొమ్మన తాతారావు, పి. వి సత్యమూర్తి ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా డాక్టర్ వెన్నపూస బ్రహ్మారెడ్డి విచ్చేయగా. స్టేట్ ఆఫ్ కంప్లీట్ ఫిజికల్, మెంటల్,సోషల్ వెల్ బీయింగ్. అని ఎజెండాతో ముఖ్య అతిథులతో పాటు పలువురు సభ్యులు వారి వారి అభిప్రాయాలను వ్యక్తం చేశారు ఈ కార్యక్రమం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి డాక్టర్ బ్రహ్మారెడ్డి గారు మాట్లాడుతూ నేడు సమాజంలో మరీ ముఖ్యంగా వైద్యరంగంలో జరుగుతున్న దోపిడీ మరియు అనేక రకమైన మోసాలను గురించి చర్చించారు. కోవిడ్ పాండమిక్ రోజుల తర్వాత సమాజంలో చోటుచేసుకున్న వ్యాధి నిరోధక శక్తి గ్రామీణ,పట్టణ, నగర స్థాయిల్లో ఏ విధంగా ఉందో చర్చించారు అసలు వ్యాధులు రాకుండా చేసుకోవడం ఎలా, ఒకవేళ అనారోగ్యం వస్తే 100కి 80 శాతం వాటంతట అవే తగ్గిపోతాయని అది సాధారణ రొంప నుండి నేడు కోవిడ్ వరకు. 10 శాతం కొంత వైద్యం అవసరం ఉంటుందని 5 శాతం సూపర్ స్పెషాలిటీ స్థాయి వైద్యం అవసరం అవుతుందని, కేవలం 5 శాతం మాత్రమే అత్యవసర వైద్య సహాయం అవసరం అవుతుందని వివరించారు. దీనితోపాటు తర్వాత తరాల్లో మార్పు రావాలంటే ముందు క్షేత్రస్థాయిలో అవగాహన పెరగాలని అది కుటుంబ స్థాయి నుండి పాఠశాల, కళాశాలల్లో మానవతా విలువల గురించి చిన్న పిల్లలకు చెప్తేతనం నుండి అర్థం అయ్యేలా చేయడం ద్వారా ఉమ్మడి కుటుంబాలను ప్రోత్సహించడం ద్వారా తదుపరిచారాలను మనం ఇప్పటి నుండే మార్చుడానికి అవకాశం ఉంటుందని అన్నారు. దీనితోపాటు మనిషి ప్రకృతి నియమాలకు విరుద్ధంగా ప్రవర్తించడం వల్ల కూడా శారీరిక అనారోగ్యానికి గురవుతున్నాడని అన్నారు. నేటి యువతలో మానసిక దౌర్బల్యం వలన చిన్న వయసులోని చెడు అలవాట్లకు బానిసలు అవుతున్నారని చెబుతూ ముఖ్యంగా ప్రతి ఒక్కరు జంక్ ఫుడ్, బయట దొరికే ఆహార పదార్థాలు, నిలువ ఉండే ఆహార పదార్థాలు తినడంవల్ల, శారీరక శ్రమ లేకపోవడం వల్ల, చుదనం వల్ల క్యాన్సర్ వంటి భయంకర రోగాలు చిన్న వయసులోనే గురి అవుతున్నారని అన్నారు. కావాలి అంటే మనం తినే ఆహారంలో పూర్తిగా శుద్ధి చేయబడిన అనగా తెల్లని అన్నం, తెల్లని పంచదార,తెల్లని మైదా, తెల్లని ఉప్పు వంటి తెల్లని పదార్థాలకు దూరంగా ఉండాలని నిలువ చేసిన ఆహార పదార్థాలు అనగా ప్యాకెట్లలో నిలువ చేయబడిన ఆహారం వాడకానికి దూరంగా ఉంటూ, శారీరకంగా కొంత వ్యాయామం చేస్తూ, ప్రకృతితో సన్నిహితంగా ఉంటూ మానసిక దౌర్బల్యం లేకుండా ప్రజలు తమ ఆరోగ్యాలను కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యావేత్తలు ప్రొఫెసర్ చెన్నారావు వైస్ ప్రిన్సిపల్ ఆఫ్ గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ ఏలేశ్వరం మరియు ఇంగ్లీష్ టీచర్ సుబ్బరాజు గారు వంటి విద్యావేత్తలు మాట్లాడుతూ నేటితరం తల్లిదండ్రులు తమ పిల్లలను మార్కులు మరియు ర్యాంకుల కోసం పోటీ పడమని తరమకుండా, విషయ జ్ఞానాన్ని మంచికి చెడుకు తేడాలను తెలుసుకొని దూరంగా ఉండాలని విద్యార్థులు కేవలం ముఖ్యమైన విషయాలను బట్టి మార్కులు తెచ్చుకోవడం కంటే ఎంతో విలువైన పాఠ్యపుస్తకాలను చదివి అర్థం చేసుకొని అందులో వచ్చే అనుమానాలను ఉపాధ్యాయులను అడిగి నివృత్తి చేసుకోవడం ద్వారా జ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చు అని సూచించారు. డాక్టర్ ఎం వెంకటేశ్వర్లు ఎండి. (పీడియాట్రిక్స్) మాట్లాడుతూ ఈ రోజుల్లో తల్లిదండ్రులు చిన్నపిల్లలకు సెల్ఫోన్ వంటి పరికరాలను అలవాటు చేయడం ద్వారా చిన్నపిల్లల్లో మానసిక ఎదుగుదల లోపిస్తుందని దానిని ఇప్పటినుండే నియంత్రించకపోతే తర్వాత తరాలు పెను ప్రమాదంలో పడతాయని అన్నారు.

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి డాక్టర్ వెన్నపూస బ్రహ్మారెడ్డి గారితో పాటు డాక్టర్ సిహెచ్ శేషగిరి (అరుణ హాస్పిటల్ అధినేత), డాక్టర్ కాదా.వెంకటరమణ ఎండి (రేడియాలజీ) డాక్టర్ నగేష్ బాబు ఎండి (జనరల్), డాక్టర్ ఎం.వెంకటేశ్వర్లు ఎండి (పీడియాట్రిక్స్), డాక్టర్ సంజయ్ ఆర్యర్ ఎం డి ఎస్, డాక్టర్ భాస్కర్ ఎం డి ఎస్, అడ్వకేట్ సి. శ్రీనివాసరావు, అడ్వకేట్ వై.వి ఫణీంద్ర లతోపాటు 50 మంది విద్య వైద్య న్యాయ వ్యవస్థలోని ప్రముఖులు పాల్గొన్నారు.

అమ్మమ్మల ఆరోగ్య రహస్యం

మన అమ్మమ్మలు అంత ఆరోగ్యంగా ఎందుకున్నారో తెలుసా? వారి ఆరోగ్య రహస్యం వంట గదిలోనే ఉందంటే నమ్ముతారా?

మహిళలు ఎక్కువగా గడిపేది వంటగదిలోనే అనేది తెలిసిన విషయమే. అయితే, ప్రస్తుతం మహిళల్లో అనారోగ్య కారణాలకు వంటగదీ ఒక కారణం అనే విషయం చాలా మందికి తెలీదు. వంటగది సమస్య అంటే అక్కడ ఎక్కువ సేపు ఉండటం.. పొగ ఇలాంటివి స్ఫురణకు రావడం సహజం. ఇది కొంతవరకూ నిజమే. కానీ, అసలైన పెద్ద కారణం మాత్రం వేరే ఉందంటున్నారు నిపుణులు.

ఆధునిక వంట గది మహిళలకు ఇబ్బందులు తెస్తోందని వారు చెబుతున్నారు. అయితే, వంటగదిని మార్చడం కష్టం. కానీ, పని చేసే విధానాన్ని మార్చడం ద్వారా మహిళలు అనేక వ్యాధులకు దూరంగా ఉంటారన్నది ఆరోగ్య నిపుణులు చెబుతున్న మాట. ఆధునిక వంటగది ప్రతికూలతలు, వాటిని నివారించడానికి సరైన మార్గాల గురించి వారు ఏమి చెబుతున్నారో తెలుసుకుందాం.

ఆధునిక జీవనశైలి మనకు సౌకర్యాలను కల్పించింది. దాంతోపాటే వ్యాధులను కూడా తీసుకువచ్చింది. దీని గురించి మరోరకంగా చెప్పాలంటే ఆధునిక వంటగదిలో అన్ని సౌకర్యాలు ఉన్నప్పటికీ దాని డిజైన్ మహిళల ఆరోగ్యాన్ని పాడుచేస్తోంది. ముఖ్యంగా నేటి మహిళలు నిలుచుని వంట చేయడం వారి వెన్నుపూసపై తీవ్ర ప్రభావం చూపుతోంది. బ్యాక్ పెయిన్ కారణాలలో ఇది కూడా ఒకటి అని నిపుణులు అంటున్నారు.

కూర్చుని వంట చేయడం వల్ల కలిగే ప్రయోజనాలు: మన అమ్మమ్మలు సంప్రదాయ వంటగదిలో పీటపై కూర్చొని ఆహారం వండేవారు. అందులో చాలాసార్లు ఒక కాలు అడ్డంగా నేలకు తగిలి, మరొక కాలు వంగి కడుపుకు అంటుకునేది. ఈ భంగిమలో కూర్చొని ఆహారాన్ని వండడం ఒక రకమైన స్ట్రెచింగ్ యాక్టివిటీ అని, దీని వల్ల స్త్రీల పొత్తికడుపు, వెన్ను, తుంటి కండరాలపై ఒత్తిడి ఏర్పడి అవి కదలికలో ఉంటాయని వైద్య నిపుణులు అంటున్నారు. రోజుకు మూడు నాలుగు సార్లు ఆహారం, స్నాక్స్ తయారుచేసేటప్పుడు, మహిళలు ఈ స్థితిలో ఉంటారు. దీనివల్ల వారి కడుపు పెరగదు, స్థూలకాయం పెరగదు. వెన్నుముక బాధ లేదు. అంతే కాకుండా పాత్రలు, బట్టలు, చీపురు, తుడవడం వంటి పనులు కూడా మహిళలు కూర్చొని చేసేవారు. దీనివల్ల చాలా వ్యాయామం చేసి శరీరం స్లిమ్ గా, ఫిట్ గా ఉండేవారు.

ఆధునిక వంటగది ప్రతికూలతలు : మనం నిలబడి పని చేసినప్పుడు, మన శరీరం బరువు మొత్తం వెనుక ప్రాంతం, చీలమండల మీద పడిపోతుంది. ఈ శరీర భాగాలలో నొప్పికి సంబంధించిన ఫిర్యాదులు పెరుగుతాయి. దీనితో పాటు, ఇప్పటి వంటగది ఎత్తు రెండున్నర నుండి మూడు అడుగులు ఎత్తు ఉంటోంది. అలాగే, స్టవ్, పాత్రల ఎత్తు భిన్నంగా ఉంటాయి. ఈ స్థితిలో పని చేయడం వల్ల మహిళలు భుజం నొప్పి, వెన్ననొప్పితో బాధపడుతున్నారు. ఈరోజుల్లో మహిళలు ఫోన్ మాట్లాడుకుంటూ వంట చేసుకుంటూ చెవికి భుజానికి మధ్య ఫోన్ పెట్టుకుని పని చేస్తున్నారు. ఇది వారి శరీర కదలికను మరింత దిగజార్చుతుంది. మెడపై ఒత్తిడి కారణంగా మెడ సమస్య పెరుగుతుంది.

ఆధునిక వంటగది మహిళల శరీర ఆకృతిని పాడుచేస్తోంది : వంటగదిలో ఎక్కువ సేపు నిలబడటం వల్ల చాలా మంది స్త్రీల వెనుకభాగంలో వంపు పెరుగుతుంది. వారి శరీర భంగిమ మరింత దిగజారుతుంది. దీనివల్ల వారు వెన్ననొప్పికి గురవుతారు. బరువు పెరగడం వెనుక వీపు, మోకాలు, చీలమండలపై ఒత్తిడి తెస్తుంది. దీంతో నొప్పికి సంబంధించిన ఫిర్యాదులు కూడా పెరుగుతాయి.

యోగా, వ్యాయామంతో ఆరోగ్యం మెరుగుపడుతుంది : మనం మన రోజువారీ కార్యకలాపాలను పరిశీలిస్తే, మన రోజువారీ కార్యకలాపాలలో శరీరం కదలిక కచ్చితంగా లేదని, ముందుకు వంగడంలేదని మనకు అర్థం అవుతుంది. మనం చాలా వరకు మన పనిని నిలబడి చేస్తాం. వంగడం ద్వారా దేనినీ ఎత్తము, దీని కారణంగా కడుపుపై ఒత్తిడి ఉండదు. కడుపు పెరగడం ప్రారంభమవుతుంది. ఇది పురుషులు, మహిళలు ఇద్దరికీ జరుగుతుంది. ఇందుకోసం యోగా, వ్యాయామం చాలా ముఖ్యం. పద్మాసనం, సీతాకోకచిలుక, పవనముక్తాసనం, మత్స్యాసనం ఈ నాలుగు యోగాసనాలతో వెన్ను, నడుము, పొత్తికడుపు కండరాలను దృఢంగా మార్చుకోవచ్చు. ఈ యోగాసనాన్ని క్రమం తప్పకుండా చేసిన తర్వాత, మీరు వంటగదిలో ఎక్కువసేపు నిలబడినా, మీకు ఎటువంటి సమస్య ఉండదు.

వంటగది సమయాన్ని తగ్గించండి : ఒక స్త్రీ రోజుకు రెండు పూటలా వండుకుని, రెండుసార్లు టీ, స్నాక్స్ తీసుకుంటే ఆమెకు మూడు నుంచి నాలుగు గంటల సమయం పడుతుంది. దీనితో పాటు, ప్రతిసారీ, వారు నిలబడి పాత్రలను కడగవలసి ఉంటుంది, అంటే, మొత్తంగా మహిళలు ఐదు నుండి ఆరు గంటల పాటు వంటగదిలో నిలబడాలి మరియు ఇది వారి ఆరోగ్యానికి హానికరం. వంటగదిలో నిలబడి పని చేసే సమయాన్ని ఆదా చేయడానికి, కూరగాయలు కోయడం, డైనింగ్ ఏరియా లేదా లివింగ్ రూమ్‌లో పిండడం వంటి పని చేయండి మరియు చాప మీద కూర్చుని ఈ పనిని చేయడానికి ప్రయత్నించండి. ఈ పనుల కోసం మీరు ఇతర కుటుంబ సభ్యుల సహాయాన్ని కూడా తీసుకోవచ్చు.

పసుపు రంగులోకి మారిన కుక్కర్‌ని చిటికెలో శుభ్రం చేయండి

ప్రెజర్ కుక్కర్‌ను శుభ్రం చేయడం అంటే కొంత ఇబ్బంది పడుతారు. ఎందుకంటే దానికి జిడ్డు తర్వాగా పట్టుకుంటుంది. అది ఒదలడం అంత ఈజి కారు. పప్పులు వండేటప్పుడు కుక్కర్ చాలాసార్లు పసుపు రంగులోకి మారుతుంది. క్రమంగా ఈ పసుపు చాలా మొండిగా మారుతుంది. కుక్కర్‌ను రుద్దడం ద్వారా శుభ్రం చేసిన తర్వాత కూడా దాని రంగు మురికిగా మారుతుంది. ఈ పసుపును తొలగించడానికి ఇక్కడ కొన్ని ప్రత్యేకమైన చిట్కాలు ఉన్నాయి.

కుక్కర్‌లో ఆహారాన్ని వండడం చాలా సులభం. కుక్కర్‌లో వంట చేయడం వల్ల గ్యాస్ సిలిండర్ ఆదా అవుతుంది. అదే సమయంలో ఆహారం త్వరగా రెడీ చేసుకోవచ్చు. ఒక కుక్కర్ ఉనికి మాత్రమే వంటగదిలోని అనేక పాత్రల పనిని నెరవేరుస్తుంది. కానీ శుభ్రపరచే విషయానికి వస్తే అది చాలా కృషిని తీసుకుంటుంది. కుక్కర్‌ను సరిగ్గా శుభ్రం చేయకపోతే దానిలో మురికి ఉంటుంది. తరువాత, ఈ మురికి చాలా పెరిగి దానిని శుభ్రం చేయడం కష్టం అవుతుంది. క్రమంగా కుక్కర్ పసుపు రంగులోకి మారుతుంది. కుక్కర్ పసుపు రంగును తొలగించడం చాలా ముఖ్యం. ఎందుకంటే ఈ విధంగా పేరుకుపోవడం వల్ల మీ ఆరోగ్యం పై దుష్ప్రభావాలు చూపిస్తాయి.

బేకింగ్ సోడా, నిమ్మకాయ సహాయంతో కుక్కర్ మళ్లీ కొత్తదానిలా మెరుస్తుంది. మీరు చేయాల్సిందల్లా బేకింగ్ సోడా, ఉప్పును కుక్కర్ అంతా చల్లుకోండి. ఆ తర్వాత నిమ్మరసంలో ముంచిన స్పాంజితో మెల్లగా శుభ్రం చేసుకోవాలి. ఇలా చేయడం వల్ల కుక్కర్‌లోని పసుపు రంగు పోతుంది. ఆ తర్వాత మీరు ఏదైనా డిష్‌వాష్‌తో కుక్కర్‌ను శుభ్రం చేయవచ్చు. డిష్‌వాష్‌తో శుభ్రం చేసిన తర్వాత.. కుక్కర్‌ను నీటితో కడగాలి. ఇలా చేసిన తర్వాత కుక్కర్ కొత్తదానిలా మెరుస్తుంది.

ఈ పద్ధతి అద్భుతం : ఆహారంలో ఉల్లిపాయ లేకపోతే దాని రుచి అసంపూర్ణంగా ఉంటుంది. కానీ ఈ ఉల్లిపాయ తొక్కలు మీ కుక్కర్‌ను మళ్లీ కొత్తవిగా మార్చగలవు. మీరు చేయాల్సిందల్లా కుక్కర్‌లో ఉల్లిపాయ తొక్కలు వేసి వేడి చేయండి. ఇలా చేసిన తర్వాత, కుక్కర్‌ను డిష్‌వాష్ బార్‌తో కడగాలి. మీ కుక్కర్ మళ్లీ కొత్త లాగా మెరిసిపోతుంది.

వర్షాకాలం అంటనే సీజనల్ వ్యాధులకు కేరాఫ్ అడ్రస్

కేసులు పెరుగుతాయి. వర్షాలకు, దోమలు భయంకరమైన రూపాన్ని సంతరించుకుంటాయి. డెంగ్యూ-మలేరియా వంటి దోమల ద్వారా సంక్రమించే వ్యాధులను వ్యాప్తి చేస్తాయి. దీనివల్ల విపరీతమైన జ్వరం, చలి, ఒళ్లు నొప్పులు, వాంతులు ఇబ్బందిపెడుతుంటాయి. ఈ సమస్య చిన్నదైతే వైద్యుల సలహా మేరకు కొన్ని ఆయుర్వేద పద్ధతులను అనుసరించవచ్చు.

తులసి టీ- తులసి ఆకులలో యాంటిపైరేటిక్, డయాఫోరేటిక్ లక్షణాలు ఉన్నాయి. ఇవి విపరీతమైన చెమట ద్వారా శరీర ఉష్ణోగ్రతను తగ్గిస్తాయి. దీనివల్ల తులసి ఆకుల రసం జ్వరాన్ని తగ్గిస్తుంది.

పసుపు పాలు: పసుపు పాలు తాగితే జ్వరం నుండి ఉపశమనం పొందవచ్చు. ఇది శరీరంలో వేడిని పెంచడం ద్వారా ఇన్ఫెక్షన్‌ను తొలగిస్తుంది. ఈ ఆయుర్వేద ఔషధం ఒళ్లు నొప్పులను కూడా తగ్గించడంలో సహాయపడుతుంది.

అల్లం టీ- అల్లంలో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు ఉన్నాయి. ఇది రోగనిరోధక శక్తిని పెంచడం ద్వారా ఇన్ఫెక్షన్‌ను దూరం చేస్తుంది. అందువల్ల మీరు జ్వరంతో ఇబ్బంది పడుతున్నట్లయితే అల్లం రసం తాగొచ్చు.

దాల్చిన చెక్క టీ (సిన్నమన్ టీ) - మలేరియా-డెంగ్యూ రోగులకు దాల్చిన చెక్క టీ ఒక అద్భుతమైన ఔషధం. ఆయుర్వేదంలో ఇది జ్వరానికి అద్భుత ఔషధంగా పరిగణించబడుతుంది. ఈ డికాక్షన్ టేస్టీగా ఉండాలంటే తేనె కలుపుకోవచ్చు.

తిప్పతీగ టీ (గిలాయ్ ప్లాంట్ టీ) - తిప్పతీగ రోగనిరోధక శక్తిని పెంపొందించడానికి పనిచేస్తుంది. తిప్పతీగ కషాయాలను తీసుకోవడం వల్ల జ్వరం త్వరగా తగ్గుతుంది. ఇందులో ఉండే యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీ పైరేటిక్ గుణాల వల్ల జ్వరం మళ్లీ పెరగదు.

వేపాకుల టీ - రోజూ వేప ఆకులను తినడం వల్ల అధిక జ్వరం, మలేరియా, ఫ్లూ, డెంగ్యూ, వైరస్ వంటి అనేక ఇన్ఫెక్షన్లను నయమవుతాయి. బ్యాక్టీరియా, వైరస్‌లను నిర్మూలించే శక్తి దీనికి ఉంది.

మొక్కజొన్న గారెలు

వర్షాకాలంతో పాటు వచ్చే మొక్కజొన్న పొత్తుని తిననివారుండరు. చిరు జల్లులు పడుతుంటే వేడి వేడిగా కాల్చిన మొక్కజొన్న ని తినడానికి ఎక్కువగా ఇష్టపడుతారు. అలాగే వాటితో చేసే గారెలు కూడా చాలా రుచిగా ఉండటమే కాకుండా, ప్రత్యేకతను కలిగి ఉన్నాయి. ముఖ్యంగా తెలంగాణలో ఈ మొక్కజొన్న గారెలకి ప్రత్యేక స్థానం ఉంది. వీటిని మక్క గారెలు అని కూడా పిలుస్తారు.

వింటే భారతం వినాలి. తింటే గారేలే తినాలి అని పెద్దలు ఏ క్షణంలో అన్నారో కానీ గారెలు ఎలా చేసినా వాటి రుచి వేరు, అందులోనూ మొక్కజొన్నతో చేసిన గారెలు వద్దంటున్నా తింటూనే ఉంటారు. మొక్కజొన్న ఆరోగ్యానికి

చాలా మంచిది. ఇందులో b6,b9,ఫోలిక్ యాసిడ్ వంటివి ఎక్కువగా ఉంటాయి. మరి అంతటి ఆరోగ్యకరమైన, రుచికరమైన మొక్కజొన్న గారెలు ఎలా చేయాలో చూద్దాం.

మొక్కజొన్న గింజలు : 2 కప్పులు, జీలకర్ర : 1 టేబుల్ స్పూన్, పచ్చి మిర్చి : 6, తరిగిన కొత్తిమీర : అర కప్పు, పుదీనా : అర కప్పు, కరివేపాకు : అర కప్పు, వెల్లుల్లి రెబ్బలు : 10, అల్లం : చిన్న ముక్క, ఉప్పు : తగినంత, నూనె : వేయించడానికి సరిపడా.

ముందుగా మిక్సీజార్‌లో మొక్కజొన్న గింజలు, పచ్చిమిర్చి, కొత్తిమీర, పుదీనా, వెల్లుల్లి రెబ్బలు, అల్లం ముక్క, జీలకర్ర, కరివేపాకు, ఉప్పు వేసి మెత్తగా కాకుండా కచ్చపచ్చగా ఉండేట్టు గ్రైండ్ చేసుకోవాలి.

పిండి జారుగా కాకుండా చూసుకోవాలి. నీరు కలపకూడదు.ఒక వేళ మొక్కజొన్న లేతగా ఉండి జారుగా అయినట్లయితే కొంచెం బియ్యపు పిండి లేదా శనగపిండి వేసి కలుపుకోవచ్చు.

తరువాత పిండిని చిన్న చిన్న ఉండలుగా చేసుకుని, గారెల్లా ఒత్తుకుని నూనెలో వేసి,మీడియం మంటపై, బంగారు రంగు వచ్చేవరకు వేయించుకోవాలి. అంతే ఆరోగ్యకరమైన మొక్కజొన్న గారెలు రెడీ. వీటిని టమాట సాస్‌తో తింటే చాలా రుచికరంగా ఉంటాయి.

మీరు ఏ వంట నూనె వాడుతున్నారు?



కొన్ని నూనెలు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. మరికొన్ని నూనెలను ఉపయోగించినప్పుడు జాగ్రత్త వహించాలి. పోషకాహార నిపుణులు ఆరోగ్యకరమైన, అనారోగ్యకరమైన నూనెల గురించి చెబుతున్నారు. నూనె లేనిదే వంట వంట పూర్తి కాదేదు. ఏదైనా ఐటమ్ కాల్చేందుకు, వేయించడానికి నూనెను ఉపయోగిస్తారు. అందువల్ల నూనె (oil) ను జాగ్రత్తగా ఎంచుకోవడం అవసరం. పోషకాహార నిపుణుడు బాత్రా ప్రకారం కొన్ని నూనెలు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. అయితే కొన్నింటితో జాగ్రత్తగా పడాలి. ఏ నూనెలు ఉపయోగించాలి, ఏమి ఉపయోగించకూడదు అనేవి ఇక్కడ తెలుసుకుందాం. ఆరోగ్యకరమైన నూనెలను ఎలా ఎంచుకోవాలో ప్రజలు తరచుగా దృష్టి పెడతారు. కానీ ఏదో ఒకటి తెచ్చేస్తారు. తేలియకుండానే ఆరోగ్యం మీద అది ప్రభావం చూపుతుంది.

భారతీయ వంటకాలలో నెయ్యి ఒక ముఖ్యమైన భాగం. ఇందులో ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్లు, విటమిన్లు ఎ, ఇ, కె మరియు బ్యూటిక్ యాసిడ్ పుష్కలంగా ఉన్నాయి. ఇవి జీర్ణక్రియ, మెదడు అభివృద్ధికి సహాయపడతాయి.

ఆవాల నూనె (Mustard Oil): అనేక ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉంది. ఇది రక్త ప్రసరణను ప్రేరేపిస్తుంది. MUFA, PUFA మరియు ఆల్ఫా-లినోలెనిక్ యాసిడ్ కూడా ఉన్నాయి. మీ ఆహారం (Food) లో అవసరానైన చేర్చుకోవడం ఆరోగ్యకరమైన హృదయాన్ని నిర్వహించడానికి ప్రయోజనకరంగా ఉంటుంది. మస్టర్డ్ ఆయిల్‌లో విటమిన్ ఇ ఉంటుంది, ఇది చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది.

ఆలివ్ ఆయిల్(olive oil) : ఇందులో విటమిన్ ఇ పుష్కలంగా ఉంటుంది. ఇది యాంటీ ఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. ఆలివ్ ఆయిల్‌లోని ప్రాథమిక కొవ్వు ఆమ్లం ఒలేయిక్ యాసిడ్ అని పిలువబడే మోనోఅన్‌శాచురేటెడ్ కొవ్వు, ఇది క్యాన్సర్ నిరోధక, శోథ నిరోధక లక్షణాలను కలిగి ఉండవచ్చని అధ్యయనాలు చూపించాయి. ఆలివ్ నూనెలో ఒలియోకాంతల్, ఒలీరోపిన్ అనే యాంటీఆక్సిడెంట్ సమ్మేళనాలు ఉన్నాయి.

కనోలా ఆయిల్ (Canola Oil) : అధిక వేడి కింద ప్రాసెస్ చేయబడుతుంది. దీని ఫలితంగా రాన్సిడ్ ఏర్పడుతుంది. ఇది బ్లీచ్‌లు, రూమ్ స్ప్రేలు, పెర్ఫ్యూమ్‌ల వంటి హౌస్హోల్డ్‌లను తయారు చేయడానికి ఉపయోగించబడుతుంది.

సన్‌ఫ్లవర్ ఆయిల్ (Sun Flower Oil): ఇందులో ఒమేగా-6 ఫ్యాటీ యాసిడ్‌లు పుష్కలంగా ఉంటాయి. శరీరానికి అవి అవసరం, కానీ ఒమేగా - 3 లతో సమతుల్యం చేయకుండా చాలా ఎక్కువ ఒమేగా -6 లను తీసుకోవడం వల్ల శరీరంలో మరింత మంట వస్తుంది. అలాగే, పొద్దుతిరుగుడు నూనె అధిక వేడి మీద వండినప్పుడు ఆల్డెహైడ్ (విషపూరిత పదార్థాలు) ఉత్పత్తి చేస్తుంది.

పామ్ ఆయిల్ (palm oil) : కొలెస్ట్రాల్ స్థాయిలను పెంచుతుంది. తక్కువ సాంద్రత కలిగిన లిపోప్రోటీన్ కొలెస్ట్రాల్ (cholesterol) స్థాయిలను తగ్గించే పాల్మిటిక్ యాసిడ్, సంతృప్త కొవ్వు ఆమ్లంగా ఉంటుంది. అందుకే నూనెలను తీసుకునేప్పుడు జాగ్రత్తగా ఉండాలి. సరైన నూనెను మీ వంటలోకి ఉపయోగించండి.

గులాబీ రంగు పెదాలను పొందాలంటే ఏం చేయాలి?



పెదవులు సహజమైన మెరుపుతో వికసించడానికి కొన్ని చిట్కాలు ఉన్నాయి.

ముఖంలో విచ్చుకునే చిరునవ్వు మీ అందాన్ని కాదు, మీ వ్యక్తిత్వాన్ని కూడా పెంచుతుంది. మీ చిరునవ్వు అందంగా కనిపించాలంటే మీ పెదాలు కూడా అందంగా, ఆరోగ్యంగా సహజమైన గులాబీ రంగులో ఉండాలి. పెదాలు అనేక విషయాల్లో చాలా ప్రధాన పాత్ర పోషిస్తాయి. ఇవి మీ భావ వ్యక్తీకరణకు సాగనును జోడిస్తాయి. మీ పెదాలు చిన్న నవ్వుతో వాతావరణాన్ని ఆహ్లాదకరంగా మారుస్తాయి, మూతిముడుపుతో కొంటె సైగ చేస్తాయి, హృదయపూర్వకమైన ముద్దుతో మీ బంధాన్ని దృఢంగా బంధిస్తాయి. ఇంతటి సామర్థ్యం కలిగిన మీ పెదవులను ఎంత జాగ్రత్తగా చూసుకోవాలి.

కానీ, హైపర్పిగ్మెంటేషన్, పెదవులు నల్లబడటం, పొడిబారటం కారణంగా నిర్జీవంగా కనిపిస్తాయి. మీ పెదవులను పూర్వ వైభవానికి తీసుకురావడానికి, సహజమైన మెరుపుతో వికసించటానికి కొన్ని చిట్కాలు ఉన్నాయి.

మీ పెదాలను హైడ్రేట్‌గా ఉంచండి : పెదవుల సంరక్షణలో ప్రాథమిక దశల్లో వాటిని తేమగా ఉంచడం. పుష్పంలాగా నీరు త్రాగడం వల్ల మీ పెదాలను తేమగా, లోపలి నుండి మృదువుగా ఉంచడంలో సహాయపడుతుంది. పుచ్చకాయ, దోసకాయ వంటి నీరు అధికంగా ఉండే పండ్లను, ఇతర ఆహారాలను తీసుకోవడం వల్ల మీ శరీరాన్ని హైడ్రేట్ చేయడంలో సహాయపడవచ్చు. అదే సమయంలో పెదాలను కొరకటం, నొక్కటం చేయకూడదు.

ఎక్స్ఫోలియేషన్ : పెదాలు పొడిబారి దానిపై చర్మం పొరలుగా మారినప్పుడు మీ పెదాలను ఎక్స్ఫోలియేషన్ చేయండి. వారానికి రెండుసార్లు, మీ పెదాలను సున్నితమైన ఎక్స్ఫోలియేషన్ సెషన్‌తో విలాసపరచండి. ఇది రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది, పెదాల కింది చర్మ పొరల్లో దాగి ఉన్న అందాన్ని అవిష్కరిస్తుంది. హోమ్‌మేడ్ లిప్ స్క్రబ్‌ను ఉపయోగించి సున్నితంగా మీ పెదాలను ఎక్స్ఫోలియేట్ చేయాలి.

హోమ్‌మేడ్ లిప్ స్క్రబ్ కోసం, కొన్ని బీట్‌రూట్ ముక్కలను ఒక టీస్పూన్ కొబ్బరి లేదా ఆలివ్ నూనెతో కలపండి, అలాగే కొద్దిగా చక్కెరను కూడా కలపండి. ఈ మిశ్రమంలో మృదువైన టూత్ బ్రష్‌ను ముంచి, మీ పెదాలపై వృత్తాకార కదలికలతో సున్నితంగా మసాజ్ చేయండి. కొన్ని నిమిషాల పాటు అలాగే ఉంచి మీ చర్మానికి పోషణను అందించడానికి అవకాశం ఇవ్వండి, ఆపై గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకోండి. ఇలా చేస్తే మీ పెదవులు సిల్కీ మృదువుగా, ప్రపంచాన్ని జయించటానికి సిద్ధంగా ఉంటాయి.

SPF లిప్ బామ్‌ను వాడండి : సూర్యరశ్మికి మీ పెదాలు దెబ్బతినకుండా, నల్లగా మారకుండా వాటిని సంరక్షించండి. పెదాలకు SPF కలిగిన లిప్ బామ్‌ను అప్లై చేయడం వల్ల మీ పెదాలను కఠినమైన UV కిరణాల నుండి రక్షించడంలో సహాయపడవచ్చు. పొడిబారడం, పగుళ్లను అరికట్టడం ద్వారా మృదువుగా ఉంచవచ్చు.

లిప్ మాస్క్‌లతో పాంపరింగ్ : లిప్ మాస్క్‌లతో మీ పెదవులను కాస్త ముద్దు చేయండి. లిప్ మాస్క్‌లు మీ పెదవుల చర్మంలోకి లోతుగా ప్రవేశిస్తాయి, వాటికి లోపలి నుండి పోషణ ఇస్తాయి, హైడ్రేట్ చేస్తాయి. ఈ లిప్ మాస్క్‌తో కరుకుదనం, ఫ్లాకినెస్, డ్రైనెస్ వీడ్కోలు చెప్పండి.

దానిమ్మ గింజలను చూర్ణం చేసి, వాటిని మిల్క్ క్రీం లేదా రోజ్ వాటర్‌తో కలపడం ద్వారా టేస్టీ పేస్ట్‌ను తయారు చేయండి. ఈ ఆహ్లాదకరమైన మిశ్రమాన్ని మీ పెదాలకు అప్లై చేసి, 15 నిమిషాలు ఉంచండి, ఆపై ఆరాక శుభ్రం చేసుకోండి. దానిమ్మ గింజలు ముదురు రంగు పెదవులను గులాబీ రంగులో మెరిసేలా చేస్తాయి.

లిప్‌స్టిక్ వేసే ముందు లేయర్ వేయండి : మీ పెదవులకు లిప్‌స్టిక్‌లు , లిప్ గ్లోస్‌లతో మెరుగులు అద్దే ముందు, వాటికి కొంత రక్షణ అవసరం. హెర్బల్ లిప్ బామ్, లిప్ సీరమ్, కొబ్బరి నూనె, ఆలివ్ ఆయిల్ లేదా లిప్ బటర్‌తో విలాసవంతమైన లేయరింగ్ వేయండి. ఇది మీ సౌందర్య సాధనాల కోసం సరైన కాన్వాస్‌ను సృష్టిస్తుంది. రసాయనాలతో కూడిన కాస్మెటిక్స్ దుష్ప్రభావాల నుంచి పెదాలను కాపాడుతుంది. మీ విలువైన పెదవుల ఆరోగ్యం, అందం కోసం కాస్మెటిక్స్‌కు బదులుగా హెర్బల్ ఉత్పత్తులను వాడండి.

"ధీమా మరియు అహం"

కేసీఆర్ ధీమా, అహం వెరసి అధికారాన్ని దూరం చేసాయి. తన పాలనను తెలంగాణకు పరిమితం చేసుకోకుండా ఢిల్లీ పీఠానికి వగ్గులు వేసాడు, పంజాబు, మహారాష్ట్ర రైతులను రెచ్చగొట్టాడు, కేంద్ర ప్రభుత్వ పాలనపై కాలు దువ్వాడు.

గవర్నర్ తో విరోధించాడు. ప్రోటోకాలన్నదే పాటించలేదు. బీజేపీ యేతర పాలనా రాష్ట్రాలను రెచ్చ గొట్టాడు. తెలంగాణ పాలనతో రాజకీయ దాహం తీర లేదు, తీరాలను దాటాలనుకున్నాడు, అహంతో, చతికిలపడ్డాడు.

ఉట్టికి ఎగరలేనమ్మ స్వర్గానికి ఎగరాలన్న సామెతను తలపించాడు.

నీళ్లు, నిధులు, నియామకాలు అన్న నినాదంతో తెలంగాణ సాధించి అధికారం చేపట్టి పది సంవత్సరాలు అప్రతిహతంగా పరి పాలన సాగించి, తనకు తిరుగు లేదు.

మళ్ళీ అధికార పగ్గాలు తనవే అన్న అహంకారం తో, ధీమాతో అధికారాన్ని, చేజేతులా జారవిడుచుకున్నాడు. కాళేశ్వరం ప్రాజెక్ట్ అవినీతికి అలవాలం అన్న అభియోగాలు మూటగట్టుకున్నాడు. తాను, కొడుకు, కూతురు, మేనల్లుడు హరీష్ రావ్ రాష్ట్ర పరిపాలన అధికారాన్ని పంచుకోవడం కూడా మరో ముఖ్య కారణం.

సెక్రటేరియట్ ను సందర్శించిన దాఖలాలనలు లేవు, ఫామ్ హౌస్ కి మాత్రమే పరిమితం అయ్యాడు. గద్దర్ ను దగ్గరకు చేర్చు కోలేదు, ప్రతికి ఉన్నప్పుడు. ఈటెల రాజేంద్రను దూరం చేసుకున్నాడు.

ఆచార్య జయ శంకర్ని కలుపుకోక పోవడం మరో తప్పిదం.

అభివృద్ధి తో పాటు అవినీతి, బంధు ప్రీతి, ఆశ్రిత పక్షపాత ధోరణి, అహంకారం, ధీమా వెరసి చేజేతులా అధికారాన్ని కోల్పోయాడు, తగిన మూల్యం చెల్లించుకున్నాడు.

డా. నండూరి రామకృష్ణ.

పొరులుగా మన వంతు బాధ్యతలను మనం నిర్వహిద్దాం!

వచ్చే ఎలక్షన్ లో మీరు పోలింగ్ బూత్ కి వెళ్లేసరికి అక్కడ మీ ఓటు లేకపోయినా ఓఆర్ ఓటర్ లిస్ట్ లో మీ పేరు గల్లంతైనా... మీ ఓటరుకార్డు ఓఆర్ ఆధార్ చూపించి సెక్షన్ 49ఎ క్రింద CHALLENGE VOTE వేయొచ్చు!

మీ ఓటు అప్పటికే వేరే ఎవరైనా వేసేసినట్లయితే, ధైర్యంగా TENDERED VOTE అడగొచ్చు!

ఏ బూత్ లో అయినా 14% దాటి "టెండర్ ఓట్లు" పోలైతే, అక్కడ రీ-పోలింగ్ జరుగుతుంది. ఈ మెసేజ్ రానున్న 2024 ఎలక్షన్ సమయానికి అందరికీ తెలియాల్సిన అవసరం ఉంది,

ఎన్నికల్లో అక్రమాలు అరికట్టడానికి పొరులుగా మన వంతు బాధ్యతలను మనం నిర్వహిద్దాం!

శివాజీ పార్క్ గొడుగు వాకర్స్ ప్రథమ వార్షికోత్సవ వేడుకలు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): నగరంలోని స్థానిక శివాజి పార్కులో శివాజి పార్క్ గొడుగు వాకర్స్ అసోసియేషన్ వారి ప్రథమ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమమునకు ముఖ్యఅతిథిగా యు.శుభ హాజరయ్యారు. అతిథులుగా కె ద్వారకానాథ్, నండూరి రామకృష్ణ, టీ.ప్రకాశం హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ప్రొఫెసర్ ఎవిస్అరికె ప్రసాద్ అధ్యక్షతను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రెసిడెంట్ కె శివరామకృష్ణ మరియు కార్యదర్శి శ్రీ వి సత్యనారాయణ సంస్థ చేసిన సేవా కార్యక్రమాల గురించి తెలియజేశారు. ఈ సందర్భంగా శ్రీమతి యు శుభ గారు మాట్లాడుతూ ప్రతి సేవా కార్యక్రమంలోని ఈ వాకర్స్ క్లబ్ ముందు ఉండి ఉత్తమ వాకర్స్ క్లబ్ గా అవార్డు పొందిందని, మున్ముందు మరింత ఎక్కువగా సేవా కార్యక్రమాలు చేయాలని కోరారు. శ్రీ టి ప్రకాశం మాట్లాడుతూ పర్యావరణం వల్ల మన ప్రాంతానికి కలిగే లాభాలను వివరించారు. ప్రొఫెసర్ ఎన్ రామకృష్ణ గారి పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమమునకు సందకుమార్, కె.వి రావు, టి గోపాల్ కృష్ణ, ఎన్ అప్పారావు, ఎం వెంకట్రావు, ఎల్ వైకుంఠ రావు, అప్పల రాజు మరియు వాకర్ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ వార్షికోత్సవ సందర్భంగా అక్షయ హాస్పిటల్స్ సౌజన్యంతో ఉచిత మెడికల్ క్యాంపు ను నిర్వహించారు.

మహా శివ రాత్రి మహాశక్తివారికి సీతంరాజు సుధాకర్ కి ఆహ్వానం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): మహా శివరాత్రి పర్వ దినాన్ని పురస్కరించుకొని విశాఖ దక్షిణ నియోజకవర్గం, 35వ వార్డ్, పండావీధి నందు ప్రతి ఏటా జరిగే మహా శివ రాత్రి మహోత్సవానికి ముఖ్య అతిథిగా దక్షిణ నియోజక వర్గ నాయకులు సీతంరాజు సుధాకర్ని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో 35వ వార్డ్ కార్పొరేటర్ విల్లూరి భాస్కరరావు, ఎం. శ్రీనివాస్, జి. లక్ష్మణ్ మరియు పండా వీధి యువత పాల్గొన్నారు.

గిరిజన భవన్ లో హ్యాండీక్రాఫ్ట్ ఎగ్జిబిషన్

ప్రారంభించిన చేనేత, హస్తకళ కళాకారుల ఉత్పత్తుల ప్రదర్శన

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఈ నెల 22 వరకు నిర్వహించే హ్యాండీక్రాఫ్ట్ ఎగ్జిబిషన్ లో చేనేత, హస్తకళ కళాకారులను మరింతగా ప్రజలు ఆదరించాలని నిర్వాహకులు కె. హరీశ్, గణేశ, రాంప్రసాద్ కోరారు.విశాఖ ఎంపీపీ డబల్ రోడ్డు సెక్టర్5 గిరిజన భవన్‌లో శుక్రవారం ప్రారంభించిన సాయి దుర్గ హ్యాండ్ లూమ్స్ , హ్యాండీక్రాఫ్ట్ వారి చేనేత హస్త కళా ప్రదర్శన విశాఖ వాసులను ఎంతగానో ఆకట్టుకుంటోంది.

చేనేత, హస్తకళ కళాకారులను ప్రోత్సహించే ముఖ్య ఉద్దేశంతో ప్రారంభించిన సాయి దుర్గ హ్యాండ్ లూమ్స్ , హ్యాండీక్రాఫ్ట్ వారి చేనేత హస్త కళా ప్రదర్శన విశాఖ వాసులను ఎంతగానో ఆకట్టుకొనే విధంగా ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. వివిధ రాష్ట్రాలకు చెందిన చేనేత కళాకారులు తయారు చేసిన ఉత్పత్తులను ప్రదర్శిస్తూ నేరుగా విక్రయిస్తారని తెలిపారు. ప్రతి రోజూ ఉదయం 10 నుంచి రాత్రి 10 గంటల వరకు నిర్వహించే ఈ ప్రదర్శనలో ప్రధానంగా, ఆంధ్రప్రదేశ్, పశ్చిమ బెంగాల్, కర్నాటక, జైపూర్, న్యూఢిల్లీ తదితర రాష్ట్రాల కళాకారులు రూపొందించిన వివిధ రకాల కళాత్మక వస్తువులు, వస్త్రాలు విక్రయించడం జరుగుతుందన్నారు. స్థానికులను వేషంగా అకట్టుకునే హస్తకళల ప్రదర్శనను ఆదరించి చేనేతను ప్రోత్సహించే ఉద్దేశంతో నిర్వహిస్తున్న ఈ ప్రదర్శనకు ప్రవేశం ఉచితమని, చేనేత, హస్తకళ కళాకారులను మరింతగా ఆదరించాలని నిర్వాహకులు కె. హరీశ్, కోరారు. వస్త్ర ప్రదర్శన ఈ నెల 22 వరకు ఉంటుందని తెలిపారు. ప్రదర్శనలో సుమారు 30 స్టాల్స్ కి పైగా ఉన్నాయని, దేశవ్యాప్తంగా ఉన్న అనేక రాష్ట్రాల నుండి చేనేత కార్మికులు తయారు చేసిన ఉత్పత్తులు ప్రదర్శనలో అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. చిన్నపిల్లల నుండి పెద్దవారివరకు కుటుంబ సమేతంగా విచ్చేసి చేనేతకారులు ప్రోత్సహించాలని కోరారు.

లైంగిక దోపిడీని వ్యతిరేకించండి : నరవ ప్రకాశ రావు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): అంతర్జాతీయ లైంగిక దోపిడీకి వ్యతిరేకంగా పోరాడే దినం మార్చ్ నాలుగు....2009.నుండి ప్రతి ఏ డా ది పాటిస్తున్నారు ఈ సందర్భాన్ని పురస్కరించుకుని బాల వికాస ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ సోమవారం ఉదయం రూరల్ మండలం ఎం ఆర్. ఓ ఆఫీస్ దరి గల ప్రభుత్వ బాలికల వసతి గృహం లో అవగాహన సమావేశం జరిగింది.ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపక కార్యదర్శి నరవ ప్రకాశ రావు మాట్లాడుతూ మహిళలు బాలికలు ప్రపంచ దేశాలలో అత్యధికంగా ఎదుర్కొంటున్న లైంగిక వేధింపులు గురుంచి అందరి దృష్టిని ఆకట్టు కోవడం కోసం ఈ రోజును పాటిస్తున్నారు. లైంగిక వివక్షత తో కూడిన పేదరికం కారణంగా మహిళలు బాలలు రక్షణ లేకుండా నేరస్తుల పాలిట పడుతూ ఉండడం తో వారు వేదింపులు కు గురి అవుతున్నారు నిజానికి తక్కువ పెట్టుబడి తో.ఎక్కువ ఆదాయం పొందే పరిశ్రమగా పరిగణించ డం జరుగు తు న్నది .ఇది ఒక ప్రపంచ మాఫియా గా మారింది.ప్రంచ దేశాలు స్పందించాలి. అంతర్జాతీయ స్థాయి లో ఎదుర్కొనే పద్ధతులను అన్వేషించాలి ఈ అంశం ప్రధాన ప్రపంచ దృష్టికి తీసుకు వచ్చి ప్రజల లో అవగాహన కలిగించే ప్రయత్నాలు జరగ వలసిన అవసరం ఉంది.

ఈ సమావేశం లో గృహం అధికారిని ఏ వి సునీత. మహమ్మద్ హుస్సేన్ ,డాక్టర్ బాబ్జీ..గృహం సిబ్బంది పాల్గొన్నారు.

కార్యకర్తలే పార్టీకి వెన్నెముక



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): మంత్రి అమర్నాథ్ నాయకత్వ లక్షణాలన్న మళ్లీ వైసీపీ అనకాపల్లి నియోజక వర్గ సమన్వయకర్త, అసెంబ్లీ అభ్యర్థి మలసాల భరత్ కుమార్ లో చూస్తున్నామని వైసిపి రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి పలకా రవి పేర్కొన్నారు. పట్టణంలోని గాంధీ నగరం పలకా రవి నివాసంలో ఆదివారం రాత్రి వైసీపీ కార్యకర్తల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భరత్ కుమార్ విచ్చేశారు. భరత్ కుమార్ కు అపూర్వ రీతిలో పార్టీ శ్రేణులు కార్యకర్తలు స్వాగతం పలికారు. మహిళలు మంగళ హారతులు పట్టారు. ఈ సందర్భంగా భారీ గజమలతో పలకా రవి పార్టీ శ్రేణులతో కలిసి భరత్ కుమార్ ను సత్కరించారు. అనంతరం రవి నివాసంలో జరిగిన ఆత్మీయ సమావేశంలో ముందుగా రవి మాట్లాడారు. భరత్ కుమార్ వ్యక్తిత్వాన్ని కొనియాడారు. పార్టీ నాయకులు, కార్యకర్తల మనసు దోచుకున్నారన్నారు. మంత్రి గుడివాడ అమర్నాథ్ ఆజ్ఞాపించిన మేరకు రానున్న సార్వత్రిక ఎన్నికల్లో భరత్ కుమార్ విజయానికి తామంతా అలుపెరిగిన సైనికుల పనిచేస్తామని వెల్లడించారు. రాష్ట్రంలో తొలి విజయాన్ని అనకాపల్లి నుంచే అందిస్తామని ఆత్మవిశ్వాసం వ్యక్తం చేశారు. నిండైన వ్యక్తిత్వం భరత్ కుమార్ సొంతమన్నారు. విద్య, వినయం, యోగ్యత కలిగిన నాయకుడు భరత్ కుమార్ అన్నారు. మంత్రి అమర్నాథ్ ఆశయాల సాధనే లక్ష్యంగా భరత్ కుమార్ ముందుకు సాగాలన్నారు. రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం మళ్ళీ ఏర్పాటు అయ్యేందుకు, జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేసే దిశగా ప్రతి ఒక్కరూ పనిచేయాలన్నారు. ఏ పార్టీ అయినా కార్యకర్తల అండదండలపైన ఆధారపడి ఉంటుందన్నారు. పార్టీకి వెన్నెముక కార్యకర్తలే అన్నారు. ఆత్మీయ సమావేశంలో భాగంగా తనపై ప్రేమాభిమానాలు కురిపించిన కార్యకర్తలకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. మీ ఆదరాభిమానాలు ఇలాగే తనపై ఉండాలని ఆకాంక్షించారు. సమావేశం అనంతరం రవి నివాసంలో ఆత్మీయ విందు స్వీకరించారు. తనపై అభిమానం కురిపించి ఆత్మీయ స్వాగతం పలికి, ఘనంగా సత్కరించిన రవికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమాను లు పాల్గొన్నారు.

7 8 తేదీల్లో ఉత్తరాంధ్ర స్థాయి ఆహ్వానపు వాలీబాల్ పోటీలు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఈనెల 7 8 తేదీలలో అనకాపల్లి గవరపాలెం దిబ్బ వీధి కొబ్బరి తోటలో ఉత్తరాంధ్ర స్థాయి లో ఆహ్వానపు వాలీబాల్ పోటీలు నిర్వహిస్తున్నట్టు పోటీల నిర్వాహకులు ఎల్లపు గోవిందా, బుద్ధ శివాజి, విల్లూరి ప్రసాద్ తెలిపారు. పోటీలు ఏడో తేదీ సాయంత్రం నాలుగు గంటలకు ప్రారంభమవుతాయని ఫ్లడ్ లైటింగ్ వెలుగుల్లో పోటీలు రాత్రి 11 గంటల వరకు కొనసాగుతాయన్నారు. 9 జట్లు ఈ పోటీల్లో పాల్గొంటారని లీగ్ కం నాకౌట్ సిస్టంలో పోటీలు జరుగుతాయి అన్నారు. పోటీలలో విజేతలకు ప్రథమ బహుమతిగా 15 వేల రూపాయలు, ద్వితీయ బహుమతిగా 10000, తృతీయ బహుమతిగా 6000, చతుర్థ బహుమతిగా 4000 రూపాయలు పర్మనెంట్ సీన్సు బహుకరించబడతాయన్నారు. పోటీలలో పాల్గొనే క్రీడాకారులకు ఉచిత భోజన వసతి సౌకర్యాలను ఏర్పాటు చేయడమే కాక వారికి రవాణా ఖర్చులు కూడా అందజేస్తామన్నారు. అనకాపల్లి వాలీబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ పోటీలు ఏడో తేదీ సాయంత్రం అటల పోటీలను ఆదినారాయణ కళాశాల కరస్పాండెంట్ కొణతాల రఘునాథ్ ప్రారంభిస్తారని స్థానిక కార్పొరేటర్ పీలా లక్ష్మీ సౌజన్య రాంబాబు జ్యోతి ప్రజ్వలన చేస్తారని తెలిపారు. క్రీడలకు పుట్టినిల్లు అయిన అనకాపల్లిలో దిబ్బ వీధి కొబ్బరి తోటలో సుమారు 30 సంవత్సరాలు నిరవధికంగా రాష్ట్రస్థాయిలో కబడ్డీ వాలీబాల్ పోటీలు నిర్వహించడం జరిగిందన్నారు. కారణాంతరాల వలన మధ్యలో కొంత గ్యాప్ వచ్చిందని క్రీడాకారులను ప్రోత్సహించాలి క్రీడలకు పూర్వవైభవం తీసుకురావాలి అనే ఉద్దేశంతో తిరిగి ఈ పోటీలు నిర్వహిస్తున్నామని అన్నారు.

క్రీడాభిమానులు క్రీడా పోషకులు ఈ పోటీలలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ సందర్భంగా పోటీలకు ముఖ్య ప్రోత్సాహకులు అయినా భవ్య శ్రీ డెవలపర్స్ అధినేత కాంగ్రేసుల నాయుడు, ఎస్జి గ్రూప్ సదినేత కాంగ్రేసుల శ్రీరామ్, పెంటకోట చిన్న, ఆధారి హరిశంకర్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇంకా అనేకమంది ఈ పోటీలకు తమ వంతు ఆర్థిక సాయం అందించారని వారికి కూడా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నామ అన్నారు. సమావేశంలో దిబ్బ వీధి శ్రీ సీతారాము దేవస్థానం చైర్మన్ దాడి భాస్కరరావు, నాగేంద్ర స్వామి దేవస్థానం చైర్మన్ బొడ్డెడ రోహన్, సీనియర్ వాలీబాల్ క్రీడాకారుడుపీలా రమణారావు, పొలిమేర శ్రీనివాసరావు, కాంగ్రేసుల జయరాం, ఎల్లపు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సీఎం సభా స్థలాన్ని పరిశీలించిన అమర్నాథ్, భరత్

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ఈనెల 7న జరగనున్న నాలుగో విడత వైయస్సార్ చేయూత ఆర్థిక సహాయం విడుదల కార్యక్రమానికి అనకాపల్లి వస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డి సభ ఏర్పాట్లను మంత్రి అమర్నాథ్ నియోజకవర్గ సమన్వయకర్త మలసాల భరత్ కుమార్ సోమవారం పరిశీలించారు. అనకాపల్లి కి సమీపంలో ఉన్న పిసినికాడ వద్ద ముఖ్యమంత్రి సభ ఏర్పాటు చేశారు. సభ నిర్వహణ ఏర్పాట్లను మంత్రి అమర్నాథ్, భరత్ కుమార్ పర్యవేక్షించారు. కార్యక్రమంలో ఎంపీపీ గొర్లి నూరిబాబు, కసింకోట ఎంపీపీ కలగా లక్ష్మి గున్నయ్య నాయుడు, అనకాపల్లి పట్టణ అధ్యక్షులు మందపాటి జానకిరామరాజు, అనకాపల్లి మండల పార్టీ అధ్యక్షులు పెద్దిశెట్టి గోవింద్, కసింకోట మండల పార్టీ అధ్యక్షులు మలసాల కిషోర్, స్థానిక సర్పంచ్ ఎల్లపు రమేష్, వైఎస్ఆర్సిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

వన్నె తగ్గనిది పుస్తకం - విజ్ఞానమే ఆపాదమస్తకం

విజయనగరం, (విశాఖ సమాచారమ్): అప్పుడూ ఇప్పుడూ ఎప్పుడూ పుస్తకం వన్నె తగ్గదని, విజ్ఞానమే ఆపాదమస్తకం అని ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె చంద్రశేఖర కల్యూర అన్నారు. సంఘం విజయనగరం జిల్లాశాఖ అధ్యక్షులు సముద్రాల గురుప్రసాద్ అధ్యక్షతన సీతం ఇంజనీరింగ్ కళాలతో సంయుక్తంగా నిర్వహించిన విద్యార్థులు-(గ్రంథాలయాలు-పుస్తకాల ప్రాముఖ్యత అనే సదస్సులో ఆయన మాట్లాడుతూ పుస్తకాలే సమాజాన్ని జ్ఞానవంతంగా తీర్చిదిద్దుతాయని, మంచినిమాజ నిర్మాణానికి పుస్తకాలే అనలుసినవిలన పనిముట్లుగా పనిచేస్తాయని అన్నారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన వాజ్ చానల్ మేనేజింగ్ డైరక్టర్ గణపతిసీడీ శ్రీనివాసరావు మాట్లాడుతూ పుస్తకం మనిషిని కదిలిస్తుంది, పుస్తకం మనిషిని నడిపిస్తుంది, పుస్తకం వ్యవస్థలను కదిలిస్తుందని, అస్తవ్యస్త వ్యవస్థలను సరిదిద్ది మంచి వ్యవస్థలను ప్రతిష్ఠించేశక్తికలిగి యున్నది పుస్తకమేనని అన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన వక్తృత్వ పోటీలలో పి.జ్ఞాన ప్రసూన, బి.సుష్మల విజేతలుగా నిలిచారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ కల్యూరను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి వి రామమూర్తి, కళాశాల చీఫ్ లైబ్రేరియన్ డాక్టర్ ఎల్ సత్యవతి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర గిరిజన విశ్వవిద్యాలయం అసిస్టెంట్ లైబ్రేరియన్ నారాయణ, గ్రంథాలయ సంఘం జిల్లా కార్యదర్శి ఎం సుభద్రాదేవి తదితరులు పాల్గొన్నారు.

జివిఎంసి 4వ జోన్‌లో వేలంపాట నిర్వహణ

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ 4వ జోన్ పరిధిలో డైక్స్ ట్యాంక్, జగదాంబ, పాత బస్ స్టాండ్ ఫేజ్-2, పద్మనగర్, సూర్యాబాగ్ నందు వాణిజ్య సముదాయాలు, అంబేద్కర్ కళ్యాణ మండపం, ఎన్.ఎ.పి (పూర్వ మార్కెట్), రామకృష్ణా రైతు బజార్, రెల్లివీధి (రోడ్ సైడ్) ఫిష్ మార్కెట్లు ఆశీలు కొరకు బహిరంగ వేలంపాట నిర్వహించబడునని జోనల్ కమిషనర్ పి.వి.వి.డి.ప్రసాదరావు పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు.

పైన తెలుపబడిన వాణిజ్య సముదాయాలలో గల దుఖాణాలకు, కళ్యాణ మండపం, మూడు మార్కెట్లకు 3 సంవత్సరములు కాంపరిమితికి గుత్తకిచ్చుటకు గాను తేది 14-03-2024 న ఉ.గం.11.00 లకు జీవిఎంసి 4వ జోనల్ కార్యాలయం సూర్యాబాగ్ నందు బహిరంగ వేలం నిర్వహించబడుతుందని, కావున ఆసక్తి గల వ్యక్తులు గాని, సంస్థలు గాని వేలంపాటలో నిబంధనలకు లోబడి పాల్గొనవలసిందిగా తెలియ జేయడమైనదని జోనల్ కమిషనర్ తెలిపారు. మరిన్ని వివరాలకు సంబంధిత జోనల్ కార్యాలయం నందు పని వేళలో పర్యవేక్షకులను సంప్రదించగలరని ఆయన తెలిపారు.

కడుపుబ్బా నవ్వించిన లాఫింగ్ క్లబ్ హాస్యామృతం కార్యక్రమం

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): పట్టణంలోని వైఎంఏ శ్రీధరాల వెంకటరమణ మెమోరియల్లో అనకాపల్లి లాఫింగ్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రేక్షకులను కడుపుబ్బ నవ్వించింది. క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు దాడి వాసు, బొడ్డేడ మురళి. ఆధ్వర్యంలో జరిగినకార్యక్రమంలో ముందుగా జగల్వాది కళాకారుడు విజయబాబు మాస్టర్ ఈల పాటతో, జోక్స్ తో ప్రారంభమైంది. అనంతరం హాస్య ప్రియ కామెడీ క్లబ్, విశాఖపట్నం వారి ఆధ్వర్యములో ఇమంది ఈశ్వరరావు, నాగరాజు అల్లాడ, పి. ప్రవీణ్ కుమార్, సిహెచ్. నాగార్జున, రమ, సుజాత, సీత, హిమ హాస్యామృతం " కామెడీ షో లో చేసిన హాస్య సన్నివేశాలు ప్రేక్షకులను రంజింప చేశాయి . కార్యక్రమంలో జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కొణతాల ఫణిభూషణ్ శ్రీధర్ కు ఆత్మీయ అతిథి ప్రముఖ బెల్లం పర్తకుడు కర్రి సన్యాసినాయుడు, కొణతాల పూర్ణచంద్రరావు చేతుల మీదగా ఆత్మీయ చిరు సత్కారము చేయడం జరిగింది. ఈనెల లాఫింగ్ క్లబ్ ఆత్మీయ అతిథి శ్రీ గౌరీ సేవా సంఘం,అధ్యక్షులు,శ్రీ కర్రి సన్యాసినాయుడును లాఫింగ్ క్లబ్ కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వినకోట బుచ్చిరాజు రాపేటి నారాయణరావు, ఆళ్ళ సూరిబాబు, బొడ్డేడ రాజేష్, బుద్ధ శ్రీనివాసరావు,ధావన్ పేకేటి శ్రీనివాసరావు బీరా వినోద్ కుమార్ తదితరులుపాల్గొన్నారు.

నేడు జెడ్‌పి స్థాయి సంఘ సమావేశాలు

విజయనగరం: ఈ నెల 5వ తేదీ మంగళవారం జిల్లా పరిషత్ స్థాయి సంఘ సమావేశాలు జరుగుతాయని జెడ్‌పి సిఇఒ కె.రాజ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. జెడ్‌పి సమావేశ భవనంలో ఉదయం 10.30 గంటలకు 1-7వ స్థాయి సంఘ సమావేశాలు ఆయా సంఘాల అధ్యక్షుల అధ్యర్యంలో జరుగుతాయని తెలిపారు. ఈ సమావేశాల్లో జిల్లాపరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావుతోపాటు ఇతర సంఘాల అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, ఇతర సభ్యులు, జెడ్‌పిటిసిలు పాల్గొంటారని తెలిపారు.

అగ్ని ప్రమాద బాధితులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ ఎస్ రాజు

రాచికమతం, (విశాఖ సమాచారమ్): మండలంలోని తట్ట బంధ పంచాయతీ శివారు బూరుగుపాలెం గ్రామంలో అగ్ని ప్రమాద బాధిత కుటుంబాన్ని సోమవారం ఉదయం చోడవరం మాజీ తెదేపా శాసనసభ్యులు కేఎస్ఎన్ఎస్ రాజు బాధిత కుటుంబాన్ని పరామర్శించారు ఈ సందర్భంగా ప్రమాదపాధితుడు నమ్మి అప్పలనాయుడు కు ఐదు వేలు ఆర్థిక సహాయం అందించారు ఆయనతో పాటుగా సర్పంచ్ రమణ కూడా మరో ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. పార్టీ బాధితు కుటుంబానికి ఎప్పుడు అండగా ఉంటుందని తెలిపారు, ఈ కార్యక్రమంలో తట్టబంద పంచాయతీ పరిధిలోని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు.

మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి"10వేల" రూల ఆర్థిక సహాయం అందజేసిన ఎంవీవీ సత్యనారాయణ

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖ తూర్పు నియోజకవర్గం 19 వవార్డ్ పెదజాలారిపేట ప్రాంతానికి చెందిన పిల్లా గంగులోడు (48)అనారోగ్య కారణంగా మృతి చెందారు ఈమేరకు సోమవారం మృతుడి కుటుంబ సభ్యులను పార్లమెంట్ సభ్యులు, తూర్పు వైసిపి సమన్వయకర్త ఎంవీవీ సత్యనారాయణ పరామర్శించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 10 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా వారికి ధైర్యం చెప్పారికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో వార్డు వైసిపి ఇన్చార్జ్ సూరాడ వెంకటలక్ష్మి, దాస్,వార్డ్ అధ్యక్షుడు వాడమోదుల గణేష్, పిల్లా పరదేశి వార్డు మహిళా అధ్యక్షురాలు బెహ్రా వసంత, గ్రామ పెద్దలు పరసన్న,అధిక సంఖ్యలో మహిళలు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

కారు ప్రమాదాల నివారణపై అవగాహ నసదస్సు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): స్థానిక డైట్ కళాశాలలో కారు ప్రమాదాల నివారణపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ఛైర్మన్ దాడి రత్నాకర్ మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో వివిధ రకాల కంపెనీలు వివిధ రకాల మోడల్స్‌తో సామాన్యులకు అందుబాటు ధరల్లో లభ్యమవుతున్నయి. ముఖ్యంగా అధిక మైలేజ్ ఇచ్చే వాహనాలపై నే సామాన్యులు దృష్టి కెంద్రీకరిస్తు ఉన్నారు. ఇటువంటి అంశాలను పరిగణనలోకి తీసుకునే ముందు కారు యొక్క నాణ్యత మరియు కార్ యొక్క బరువును కూడా పరిగణలోకి తీసుకోవాలని సూచించారు. లైట్ వెయిట్ కార్ వలన మైలేజ్ వచ్చినా స్పీడ్ కంట్రోల్ అవ్వక ప్రమాదాల బారినపడి ప్రాణాలను సైతం కోల్పోతున్నారు. ఒక్కసారి కార్ టైర్ పంక్చర్ అయినపుడు లైట్ వెయిట్ (అధిక మైలేజ్ ఇచ్చే) వాహనాల వల్ల ప్రయాణించే వారితో పాటు అభంశుభం తెలియని వారు కూడా ప్రమాదాలకు గురి అయ్యి ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు ప్రతినిత్యం ఏదోక వార్తా పత్రికలో చూస్తున్నాం. అలాగే టైర్ లో తగినంత గాలి ఉండో లేదో ఎప్పటికప్పుడు చెక్ చేసుకోవాలని అవసరం అయితే వత్తిడి తగ్గించే నైట్రోజన్ గాలితో టైర్ నింపాలని అంటున్నారు.అలాగే వేసవి కాలం లో కార్ పార్కింగ్ చేసినపుడు డోర్ అద్దాలు పూర్తిగా వేయకుండా కొంచెం గ్యాప్ ఇస్తే ఎండ వేడికి కార్ అద్దాలు పగలకుండ కాపాడుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్.వైకుంఠ రావు,డీన్ అకాడమిక్ డాక్టర్ కె.పార్వతి, ఈ. సి. ఈ విభాగాధిపతి, డాక్టర్ పి.పూర్ణ ప్రియ, డాక్టర్ లక్ష్మీనారాయణ, ప్రాజెక్ట్ ఇంజినీర్ బి.శేషగిరి రావు పాల్గొన్నారు.



నేడు పూజ్యశ్రీ శంకర విజయేంద్ర సరస్వతి శంకరాచార్య స్వామివారి జయంతి మహోత్సవం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): శ్రీ చంద్రమౌళీశ్వరాయ నమః॥ శ్రీ కంచి కామకోటి పీఠం జగద్గురు శ్రీ శంకరాచార్య స్వామిగల శ్రీమఠం సంస్థానం పూజ్యశ్రీ శంకర విజయేంద్ర సరస్వతి శంకరాచార్య స్వామివారి జయంతి మహోత్సవం 05 మార్చి 2024 నుండి మార్చి 7 వరకు శ్రీమఠం, కాంచీపురంలో నిర్వహించబడుతుంది. ప్రముఖ పండితులు, కళాకారులచే వేదపారాయణం, వేద విద్వత్ సదస్సులు, ఆధ్యాత్మిక ప్రసంగాలు, భజనలు, సంగీత సమర్పణం నిర్వహిస్తారు. ఏకాదశ రుద్ర జపం మరియు లోకక్షేమ విశేష హోమ ములు, పవిత్ర బృందావనములకు ప్రత్యేక అభిషేకాలు జయంతి రోజున- 7 మార్చి 2024 నాడు ఉదయం 7.00 గంటల నుండి నిర్వహించబడతాయి. మధ్యాహ్నం నుంచి పసార్థార, పూర్ణాహుతి, మహాభిషేకం నిర్వహిస్తారు.

జయంతి మహోత్సవం కూడా 05-03-24 నుండి 07-03-24 వరకు శ్రీ కంచి కామకోటి పీఠం పాదుకా మండపం, రామకృష్ణ మార్గ్, వినాయక్ నగర్, అలిపిరి సమీపంలో, తిరుపతి పద్ద పూజ్యశ్రీ ఆచార్య స్వామిగలు విజయ యాత్రలో భాగంగా విడిది చేస్తారు. మూడు రోజుల పాటు చతుర్వేద పారాయణం, విద్వత్ సదస్సులు మరియు మహారుద్ర జపం/హోమం మరియు శత చండీ హోమం నిర్వహిస్తారు. జయంతి మహోత్సవంలో పాల్గొని శ్రీ ఆచార్య స్వామివారి ఆశీస్సులు పొందవలసిందిగా భక్తులకు ఆహ్వానం.

దేవరాపల్లి సమాజానికి మరో బహుమతి

90 లక్షల నిధులతో ఆడిటోరియం & కమ్యూనిటీ

దేవరాపల్లి, (విశాఖ సమాచారమ్): ఇప్పటికే మెరుగైన రోడ్లు, రవాణా వ్యవస్థ,పార్కు నిర్మాణం, బస్ స్టాప్ ఆధునీకరణ,రోడ్ల విస్తరణ వంటి మౌలిక సదుపాయాలతో అంచెలంచెల అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న మండల కేంద్రానికి డిప్యూటీ సియం ముత్యాలనాయుడు మరో బహుమతి అందించారు. దేవి తల్లి ఆలయం ఎదురుగ ఉన్న ప్రాంగణంలో సుమారు 90 లక్షల రూపాయల ప్రభుత్వ నిధులతో ఆడిటోరియం & సామాజిక భవన నిర్మాణానికి డిప్యూటీ సియం శంఖుస్థాపన చేసారు. ఈ ఆడిటోరియం అందుబాటులోకి వస్తే రానున్న రోజులలో దేవరాపల్లి సమాజానికి వేడుకలు, సభలు, సమావేశాలను నిర్వహించడానికి వెసులుబాటు కలుగుతుందని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట జెడ్పిటిసి కర్రి సత్యం, ఎంపిపి కిలపర్తి రాజేశ్వరి, జిల్లా వైసీపీ ఉపాధ్యక్షులు భాస్కరరావు ఉన్నారు.

ఇంటర్ విద్యార్థులకు ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తనివ్వకండి

రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు సీతారాం

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ఈ నెల ఒకటి నుండి ప్రారంభమైన ఇంటర్మీడియట్ ప్రథమ,ద్వితీయ సంవత్సరం పరీక్షలు వ్రాస్తున్న విద్యార్థులు జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో ట్రాఫిక్ ఇబ్బందులు ఎదుర్కొంటూ ఆదరా బాదరాగా పరీక్ష కేంద్రాలకు అతి కష్టం మీద చేరుకుంటున్న వైనాలు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ దృష్టికొస్తున్నట్టు కమిషన్ సభ్యులు గొండు సీతారాం తెలిపారు, శనివారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో సీతారాం మాట్లాడుతూ జిల్లాలో ఏ ఒక్క విద్యార్థి ట్రాఫిక్ సిగ్నల్స్ వల్ల,అధిక ట్రాఫిక్ ఇబ్బందులు కారణంగా ఆలస్యం,పరీక్షల సమయానికి ఆయా కేంద్రాలకు చేరుకోవడంలో ఇబ్బం దులు తలెత్తకుండా ఉండేలా,పోలీసు సిబ్బంది సంఖ్యను పెంచి, ఎప్పటికప్పుడు ట్రాఫిక్ క్రమబద్ధీకరిం చేలా చర్యలు చేపట్టాలని అన్ని జిల్లాల పోలీసు ఎస్పీలు,కలెక్టర్లకు కమిషన్ ఛైర్పర్సన్ కేసలి అప్పారావు నేతృత్వంలో ఇప్పటికే స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్టు సీతారాం తెలిపారు. ట్రాఫిక్ ఇబ్బందు లుంటే apscpcr2018@gmail.com కి ఫిర్యాదులందిస్తే సత్వరం ఆయా జిల్లా ఉన్నతాధికారులకు తగిన ఆదేశాలిచ్చేందుకు సర్వం సంసిద్ధంగా ఉన్నట్టు సీతారాం తెలిపారు.

అనకాపల్లిలో పోలీస్ కవాతు నిర్వహించిన పోలీసులు, కేంద్ర పోలీస్ దళాలు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): రానున్న సార్వత్రిక ఎన్నికలకు బందోబస్తు విధులు నిర్వహించేందుకుకేంద్ర పోలీస్ దళం, సిఐఎస్ఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ అమిత్ కుమార్ అనకాపల్లి జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో కేంద్ర పోలీస్ దళాలు అనకాపల్లి పట్టణంలో పోలీస్ కవాతు నిర్వహించారు. ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా, నిర్భయంగా వినియోగించుకునేందుకు సెంట్రల్ ఆర్మ్డ్ పోలీస్ ఫోర్స్ భద్రత, భరోసా ఉంటుందని తెలిపేందుకు ఈ పోలీస్ కవాతు ను ఆదివారం 9.30 గంటల నుండి 11.30 గంటల వరకు తుమ్మపాల తుమ్మపాల వీధి, కొత్తపేట వీధి, గవరపేట వీధి, శివాలయం వీధి, ఇందిరానగర్ మరియు చినబాబుకోలనీ వరకు, సాయంత్రం 4 గంటల నుండి 5.30 గంటల వరకు విజయరామరాజుపేట, గాంధీనగర్, శ్రీరామ్ నగర్ కోలనీ, లక్ష్మీదేవి పేట, గూడ్స్ రోడ్డు, వేల్పుల వీధి వరకు కవాతు చేశారు.ఈ కవాతులో అనకాపల్లి టౌన్ ఇన్స్పెక్టర్ శంకర రావు, పట్ట ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, రిజర్వ్ ఆర్ఎస్ఐ భవాని ప్రసాద్ , జిల్లా పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పిల్లవానిపాలెంలో అగ్నిప్రమాదం

రాచికమతం, (విశాఖ సమాచారమ్): మండలంలోని పిల్లవానిపాలెం గ్రామంలో సోమవారం మధ్యాహ్నం అగ్ని ప్రమాదం జరిగింది. గ్రామానికి చెందిన పిల్లా కృష్ణ, బర్లికాల సూర్యనారాయణ లకు చెందిన నీలగిరి తోట దగ్ధమైందని అగ్నిమాపక సిబ్బంది శివ తెలిపారు. ఆయన తెలిపిన సమాచారం మేరకు ధూమపానం చేసి అవి అక్కడ పడి వేయడంతో ఈ ప్రమాదం జరిగిందని అస్తి నష్టం లక్ష ముప్పై వేలు ఉంటుందని సమాచారం తెలిసిన వెంటనే హుటా హుటిన సంఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేయడం వల్ల సుమారు రెండు లక్షల రూపాయల అస్తి నష్టాన్ని నివారించగలిగామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫైర్ సిబ్బంది రామ కిషోర్ దిలీప్ సాయి మహేష్ శివ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఐదు సంవత్సరాల లోపు పిల్లలందరకు పల్స్ పోలియో చుక్కలు వేయాలి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): జిపిఎంసి కొట్టివీధి రామాలయంలో పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా అదివారం చిన్నపిల్లలకు పోలియో చుక్కలు వేసిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ప్రొగ్రాం మేనేజ్మెంట్ ఆఫీసర్ డాక్టర్ లూసీ, ఈ సందర్భంగా మాట్లాడుతూ ఐదు సంవత్సరాల లోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో. 84 వ వార్డు ఇంచార్జ్ కొరుకొండ రాఘవ, కొట్టివీధి పిహెచ్చి డాక్టర్ నాగేంద్ర కుమార్, సతీష్ కన్నా, కేతిరెడ్డి ప్రసాద్, ఏఎన్ఎం శ్రావణి. అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

వెంకన్నపాలెంలో పశు గర్భకోశ శిబిరం

చోడవరం, (విశాఖ సమాచారమ్): చోడవరం మండలం వెంకన్నపాలెం గ్రామంలో సోమవారం ఉచిత పశు గర్భకోశ చికిత్స శిబిరం, పాడి రైతుల అవగాహన సందస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ విప్, చోడవరం శాసనసభ్యులు కరణం ధర్మ శ్రీ ముఖ్యఅతిథిగా పాల్గొని శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పాడి రైతులను ఉద్దేశించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం పాడి పరిశ్రమ అభివృద్ధికి, పాడి రైతుల సంక్షేమానికి, పశువుల సంపూర్ణ ఆరోగ్యానికి కృషి చేసిందన్నారు.

చోడవరం పార్టీ గెలుపునకు సిద్ధం కావాలి

చోడవరం, (విశాఖ సమాచారమ్): చోడవరం నియోజకవర్గ పరిధిలో గల బుచ్చయ్యపేటలో సోమవారం మేము సిద్ధం మా బూత్ సిద్ధం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కరణంధర్మశ్రీ చోడవరం నియోజవర్గ పరిశీలకులు చొక్కాకుల వెంకటరావు తదితరులు పాల్గొని చోడవరంలో పార్టీ గెలుపుకు అందరూ సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. వచ్చే 40 రోజులు ఎంతో కీలకమైనవని ప్రతి కార్యకర్త బూతు స్థాయి నుంచి కూడా పార్టీ గెలుపుకు సంసిద్ధులు కావాలన్నారు.

ఉత్తరాంధ్ర సాగునీటి ప్రాజెక్టులపై శ్వేత పత్రం విడుదల చేయాలి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ఉత్తరాంధ్ర సాగునీటి ప్రాజెక్టులపై ప్రాజెక్టులపై శ్వేత పత్రం విడుదల చేయాలని అనకాపల్లి జనసేన టిడిపి ఉమ్మడి అభ్యర్థి మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ డిమాండ్ చేశారు ..టీచర్స్ కాలనీలో ఉన్న జనసేన పార్టీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టులపై నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు సుజల స్రవంతి తోటపల్లి వంటి కీలకమైన ప్రాజెక్టులకు అశ్రద్ధ చేసిందన్నారు.. అనకాపల్లి వంటి ప్రాంతంలో ఉన్న తగరంపూడి చెర్లోవల వంటి 11 గ్రామస్లు ఉండగా అవన్నీ శిథిలావస్థకు చేరుకున్నయన్నారు కనీసం మరమ్మతులు కూడా చేయలేదన్నారు ఎన్ని ఏర్యాదులు చేసిన స్పందన లేదనీ ముఖ్యంగా ఉత్తరాంధ్ర సాగునీటి ప్రాజెక్టులపై ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ చూపిస్తుందని విమర్శించారు వేసవిలో నీటి ఎద్దడిని అరికట్టేందుకు ప్రభుత్వం తీసుకున్న చర్యలు చెప్పానని డిమాండ్ చేశారు.. ఇంత నిర్లక్ష్యం ఏ ప్రభుత్వం చూపించలేదన్నారు జనసేన తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి చేతికి పని ప్రతి ఎకరాకు నీరు అనే మేనిఫెస్టో ద్వారా సాగునీటి ప్రాజెక్టులకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు ఉత్తరాంధ్ర సుజల స్రవంతిని పూర్తి చేయడం జరుగుతుందన్నారు.

సాయి రవీంద్ర స్కూల్ & ఇన్క్రెడిబుల్ ప్లే స్కూల్‌లో చిన్నారులు గ్రాడ్యుయేషన్ డే

తగరపువలస, (విశాఖ సమాచారమ్): సాయి రవీంద్ర స్కూల్ & ఇన్క్రెడిబుల్ ప్లే స్కూల్ లో ఎల్‌కేజి, యూకేజి చిన్నారులకి పట్టభద్రుల దినోత్సవాన్ని స్కూల్ యాజమాన్యం నిర్వహించారు. చిన్నారులను పట్టభద్రులుగా డ్రెస్సులో అలంకరించి వారికి సర్టిఫికెట్లు ,మెడల్స్ ను పెద్దలు రంగురి రాంబాబు ,సామాజిక వేత్త వెంపడ శ్రీనివాస రెడ్డి, కరెస్పాండెంట్ భోగేల క్రిష్ణ, ప్రిన్సిపాల్ వాండ్రపే సతీష్ చేతులు మీదుగా అందించారు.. రంగురి రాంబాబు మాట్లాడుతూ తక్కువ ఫీజులు తో ,ఉన్నత విద్యను అందిస్తూ ,మంచి కార్యక్రమాలు చేస్తున్న స్కూల్ యాజమాన్యాన్ని అభినందించారు.. సామాజిక వేత్త ,వెంపడ వెల్ఫేర్ సొసైటి చైర్మన్ డాక్టర్ వెంపడ శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు కి చదువుతో పాటు సామాజిక స్పృహఅందింస్తూ ,భరోసా అనాథ హాస్టల్ లో ఉంటున్న సుమారు 20 మంది పిల్లలు కి ఉచిత విద్య తో పాటు బోజనం అంది స్తున్నారు అని అన్నారు.. కరెస్పాండెంట్ భోగేల క్రిష్ణ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమం చేయడంతో చిన్నారులో సంకల్పబలం పెరుగుతుంది అని, భవిష్యత్తులో చిన్నారులు ఈ కార్యక్రమం ఆదర్శంగా ఉంటుంది అని అన్నారు..ప్రిన్సిపల్ వాండ్రపే సతీష్ మాట్లాడుతూ చిన్నారులు ఇప్పుడు అందుకున్న పట్టాలు రాబోయే రోజుల్లో యూనివర్సిటీ స్థాయిలో అందుకోవాలని ఆకాంక్షించారు.. అనంతరం 10 వ తరగతి విద్యార్థులకి farewell పార్టీని ఏర్పాటు చేసి నిపుణులు చేత కౌన్సెలింగ్ క్లాస్సెస్ని నిర్వహించారు. చిన్నారులు వేషధారణ, సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టు కున్నాయి. ఈ కార్యక్రమంలో టీచర్స్ ఇందుమతి,సౌజన్య, కోమలి తదితర టీచర్స్, పేరెంట్స్ ,విద్యార్థులు పాల్గొన్నారు.

పద్మనాభంలో 300 మందికి టీడిపి ఆధ్వర్యంలో భారీ ఉచిత ఆరోగ్య శిబిరం

పద్మనాభం, (విశాఖ సమాచారమ్): ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పద్మనాభం మండలంలో పద్మనాభం గ్రామంలో ఉన్న రచ్చబండ వద్ద సోమవారం భారీ ఉచిత వైద్య శిబిరము జరిగినది ఈ వైద్య సేవలను గీతం హాస్పిటల్ సహకారంతో నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కోరాడ రమణ ప్రారంభించగా శిబిరానికి వచ్చిన రోగులకు రక్త పరీక్షలు బీపీ పరీక్షలు చేశారు దంత కంటి ముక్కు చెవి గుండె పరీక్షలను రోగులకు చేసి అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి కె దాము మాజీ మండల పార్టీ అధ్యక్షులు కే నగేష్ కుమార్ పద్మనాభ ఎంపీటీసీ లక్ష్మీనాయుడు టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు సుమంత్ నాయుడు పద్మనాభ మాజీ సర్పంచ్ ఆర్ సన్యాసిరావు పాల్గొన్నారు.

జగనన్న కు చెపుదాంకు 210 వినతులు

విజయనగరం: జగనన్నకు చెబుదాంలో వివిధ సమస్యలపై ప్రభుత్వ శాఖలకు ప్రజల నుంచి అందిన వినతుల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ వహించి వాటిని సకాలంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ఆదేశించారు. ఆయా ప్రభుత్వ శాఖలు తమకు సంబంధించి ఆన్‌లైన్‌లో పంపిన వినతులను పరిశీలించి వాటిపై స్పందించాలన్నారు. కలెక్టర్ కార్యాలయ ఆడిటోరియంలో నిర్వహించిన వినతుల స్వీకరణ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ కార్తీక్, డి.ఆర్.ఓ. ఎస్.డి.అనిత, కె.ఆర్.ఆర్.సి. డిప్యూటీ కలెక్టర్ సుమబాల, మురళీ కృష్ణ, ఆర్.డి.ఓ సూర్య కళ తో కలసి జిల్లా కలెక్టర్ వినతులు స్వీకరించారు.

ఈ సందర్భంగా వివిధ సమస్యలపై 210 వినతులు అందాయి. రెవిన్యూ శాఖ సమస్యలపై 15 , డి.ఆర్.డి.ఏ. కు సంబంధించి 16 , గ్రామ వార్డు సచివాలయాల శాఖకు 10 , జిల్లా పంచాయతీ శాఖ కు 10 , గృహనిర్మాణ శాఖకు 08, జిల్లా ఆసుపత్రులకు సంబంధించి 08, మున్సిపల్ శాఖకు 05 చొప్పున వినతులు అందాయి.

స్పందన అర్జీలకు స్పష్టమైన జవాబివ్వాలి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): స్పందన కార్యక్రమంలో సమర్పించే దరఖాస్తులకు స్పష్టమైన సమాధానాలివ్వాలని జాయింట్ కలెక్టర్ ఎం.జాహ్నవి జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరు కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ఆమె ప్రజలనుండి అర్జీలు స్వీకరించారు. జె.సి. మాట్లాడుతూ దరఖాస్తులకు వేగంగా పరిష్కారం చేయాలన్నారు. దరఖాస్తు లేదా ఫిర్యాదును తిరస్కరణ గూర్చిన కారణాలను వివరంగా తెలియజేయాలన్నారు. జాయింట్ కలెక్టరుతో పాటు అసిస్టెంట్ కలెక్టర్ బి.స్మరణ్ రాజ్, డి.ఆర్.ఓ. బి.దయానిధి, కె.ఆర్.సి.సి. ఉప కలెక్టరు ఎస్.వి.ఎస్.సుబ్బలక్ష్మి, భూసర్వే సహాయ సంచాలకులు ఎస్.గోపాలరాజ దరఖాస్తులు స్వీకరించారు. ఈరోజు స్పందన కార్యక్రమానికి 293 రదఖాస్తులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో బి.జె.ఆర్. సుజల స్రవంతి ఎస్.డి.సి. కె.రమామణి, డి.ఎ.వో. ఆర్.శిరీషారాణి, డిఎంఅండ్ హెచ్ఓ డాక్టర్ ఏ.హేమంత్, సి.పి.వో. జి.రామారావు, విద్యుత్ శాఖ ఈ.ఈ. రాజశేఖర్, డి.ఎస్.ఓ. కె.వి.ఎల్.ఎన్. మూర్తి, జిల్లా విద్యాశాఖాధికారి మహాలక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఈ నెల 7 న రసాయనిక విపత్తుల పై మాక్ డ్రిల్

విజయనగరం: విపత్తుల నిర్వహణ శాఖ వారి సూచనల మేరకు ఈ నెల 7 న రసాయనిక విపత్తులకు(కెమికల్ డిజాస్టర్) పై మాక్ డ్రిల్ నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి తెలిపారు. పూసపాటిరేగ మండలం చొడవరం వద్ద నున్న మైలాన్ లాబ్స్ వద్ద 7వ తేదీన ఉదయం 9 గంటల నుండి ఈ మాక్ డ్రిల్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. స్పందన అనంతరం కలెక్టరేట్ లో అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ మాక్ డ్రిల్ కార్యక్రమానికి సంబంధించి టేబుల్ టాప్ ఎక్సర్సైజు ఈ నెల 5 న జరుగుతుందని, ఆన్లైన్ లింక్ ద్వారా సంబంధిత అధికారులు హాజరై వారి బాధ్యతలను, విధులను తెలుసుకోవాలని తెలిపారు. 7వ తేదీన అధికారులంతా మైలాన్ లాబ్స్ కు హాజరు కావాలని తెలిపారు.

అనకాపల్లి సభ నుంచే ఎన్నికల శంఖారావం

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ప్రస్తుతం రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు పూర్తిస్థాయిలో ప్రజలందరికీ అందాలంటే మళ్ళీ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి రావాలని, ఈ ప్రయత్నానికి పునాది అనకాపల్లి నుంచే ప్రారంభం కావాలని అమర్నాథ్ పిలుపునిచ్చారు. పార్టీ అధికారంలో ఉంటే కార్యకర్తలకు నాయకులకు విలువ ఉంటుందని మంత్రి అమర్నాథ్ అన్నారు. ప్రతిపక్ష పార్టీలన్నీ ఏకమై జగన్మోహన్ రెడ్డి పై పోరాటానికి దిగుతున్నాయని ఆ శక్తులను పార్టీ శ్రేణులు కలిసికట్టుగా తిప్పి కొట్టాలన్నారు

. ఈ ఎన్నికల్లో ఎన్ని పార్టీలు కలిసి వచ్చిన జగన్మోహన్ రెడ్డి విజయాన్ని ఆపుకోలేరని అమర్నాథ్ అన్నారు. ఇతర పార్టీ నుంచి మన పార్టీలోకి వస్తామంటే వారిని స్వాగతించాలని అమర్నాథ్ విజ్ఞప్తి చేశారు, అవకాపల్లి ఎంపీ బిశెట్టి వెంకట సత్యవతి మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం సంక్షేమ పథకాలను దృష్టిలో పెట్టుకొని తిరిగి జగన్మోహన్ రెడ్డిని మళ్లీ గెలిపించే బాధ్యత ప్రజలు తీసుకోవాలన్నారు.

రాష్ట్రంలో వైసిపి విజయకేతనం ఎగిరివేయాలని అన్నారు. అనకాపల్లి నియోజకవర్గ వైసిపి ఇన్చార్జి మలసాల భరత్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా సిద్ధం సభలు విజయవంతం అవుతున్నాయని, పిసినికాడ సభ వాటన్నిటికన్నా బ్రహ్మాండంగా ఉండాలని పార్టీ శ్రేణులకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ఇన్ లాండ్ వాటర్ వేస్ అథారిటి చైర్మన్ దిలీప్ కుమార్ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి చేయడానికి ప్రజల సిద్ధంగా ఉన్నారని, ప్రతిపక్షాలు ఎన్ని కుట్రలు పన్నుతున్నా, వైసిపిదే విజయం అని అన్నారు.ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన పార్టీ అనకాపల్లి పట్టణ శాఖ అధ్యక్షులు జానకిరామరాజు మాట్లాడుతూ ఏడవ తేదీన జరిగే సభ నభూతో న భవిష్యత్ విధంగా ఉండాలని, ఈ సభ రాష్ట్రంలోని శ్రేణులు అన్నిటిని ఉత్సాహపరిచేలా ఉండాలని సూచించారు. ఎంపీపీ గొర్లి సూరిబాబు మాట్లాడుతూ పిసినికాడ సభకు పార్టీ శ్రేణులు తరలిరావాలని కోరారు. మార్కెట్కమిటీ చైర్మన్ గొల్లవిల్లి శ్రీనివాసరావు కనింకోట జెసీఎస్ ఇన్చార్జి కలగా గున్నయనాయుడు మాట్లాడుతూ ఎన్నికల ముందుముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలోఅనకాపల్లిలో ఇటువంటి సభ జరగడంతో ఈ ఎన్నికల్లో వైసిపి జెండాఎగరవేయడం ఖాయమని చెప్పారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

విమ్స్ లో రేపు ప్లాస్టిక్ సర్జరీ వైద్య శిబిరం

ఉచితంగా వైద్య పరీక్షలు, చికిత్స

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (విమ్స్)నందు ఈనెల 6వ తేదీ బుధవారం నాడు ప్లాస్టిక్ సర్జరీ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు డైరెక్టర్ డాక్టర్ కె. రాంబాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిబిరం నందు గ్రహణం మొర్రి, డయాబెటిక్ ఫుట్, పురుషులలో రొమ్ము గ్రంధి పెరుగుదల, బోదకాలు, కీలాయిడ్ చికిత్సలు, కాలిన గాయాలు, విరిగిన చేతులు, కాళ్లు, వాస్కులర్ సమస్యలు మొదలగు రోగాలను నిర్ధారించే వైద్య పరీక్షలను నిర్వహించడం జరుగుతుందన్నారు. అవసరమైన వారికి ఉచితంగా వైద్య పరీక్షలు చేయటంతో పాటు మందులు కూడా ఉచితంగా అందజేయడం జరుగుతుందన్నారు. అలాగే ప్లాస్టిక్ మరియు కాస్మెటిక్ సర్జరీలకు సంబంధించిన చికిత్సలు ఉచితంగా చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. బుధవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 వరకు ఓపి బ్లాక్ నందు ఈ వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజలు ఈ సదవకాశాన్ని వినియోగించుకొని కోరారు.

ఉచిత వైద్య పరీక్షలు

ఈ వైద్య శిబిరానికి విచ్చేసిన రోగులకు అవసరమైన వారికి 6000 రూపాయలు విలువ చేసే వైద్య పరీక్షలను ఉచితంగా నిర్వహించడం జరుగుతుంది. ముఖ్యంగా కలర్ డాప్లర్, ఎక్స్-రే రక్త పరీక్షలు మొదలగు వాటిని ఉచితంగా అందిస్తున్నట్లు పేర్కొన్నారు.

కామ్రేడ్ మళ్ల సత్యనారాయణకు నివాళులు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): సిపిఎం నాయకులు దివంగత మల్ల సత్యనారాయణ ప్రథమ వర్ధంతి సందర్భంగావారి స్వగృహములో జరిగిన కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు మాజీ శాసనమండలి సభ్యులు బుద్ధ నాగ జగదీశ్వరరావు పాల్గొని సత్యనారాయణ చిత్రపటానికి పువ్వులువేసి ఘన నివాళి లర్పించారు. ఈ సందర్భంగా నాగ జగదీష్ మాట్లాడుతూ పేదల సమస్యలపై కార్మిక సమస్యలపై నిరంతరం పోరాటం చేసి సమస్యలు పరిష్కారం అయ్యేవరకు వారికి అండగా ఉంటూ చనిపోయే వరకు పార్టీ కోసమే పని చేశారని, అనకాపల్లి జిల్లాలోనే సిపిఎం సత్యనారాయణగా పేరు ప్రఖ్యాతుల పొందారని కౌన్సిలర్ గా ఏ ఎం ఏ ఎల్ కళాశాల కరస్పాండెంట్ గా శ్రీ గౌరీ గ్రంధాలయం అధ్యక్షులుగా పనిచేశారన్నారు. ఎన్టీఆర్ మార్కెట్ యార్డ్ కొలగార్లు కార్మికులు గుమస్తాల సంఘాలకు గౌరవ అధ్యక్షులుగా ఉంటూ వారికి ప్రత్యేకమైన నిధులు ఏర్పాటు చేసి స్థలాన్ని కొనుగోలు చేశారని కార్మికుల పిల్లలకు స్కాలర్ షిప్ లు చనిపోయిన కుటుంబాలకి ఆర్థిక సహాయం ప్రత్యేక నిధి ద్వారా వారికి అందజేసే వారని ప్రభుత్వ వ్యతిరేక కార్యక్రమాలు చెత్త పన్ను ఇంటి పన్ను నిరంతరం పోరాటం చేసే ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చిన మంచి మనిషి మహానేత కామ్రేడ్స్ సత్యనారాయణ లేని లోటు తీర్చలేనిది నాగ జగదీష్ అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కొణతాల వెంకటరావు కాండ్రేగుల సత్యనారాయణ మల్ల అచ్చయ్య బొడ్డేడ అప్పలస్వామి నాయుడు సత్యనారాయణ కుమారులు జగదీష్ అన్నదమ్ములు తదితరులు పాల్గొన్నారు.

జివిఎంసి లో "జగనన్నకు చెబుదాం"కు 82 వినతులు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్నకు చెబుదాం కు 82 వినతులు వచ్చాయని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. సోమవారం జివిఎంసి ప్రధాన కార్యాలయం లోని పాత సమావేశ మందిరం లో జగనన్నకు చెబుదాం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమములో, నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, జివిఎంసి కమిషనర్ సిఏం సాయికాంత్ వర్మ హాజరై అర్జీలను/ఫిర్యాదులను స్వీకరించారు.

ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న "జగనన్నకు చెబుదాం" కార్యక్రమానికి జివిఎంసి కి సంబంధించి 82 అర్జీలు స్వీకరించడం జరిగిందని తెలిపారు. అందులో ముఖ్యంగా ఒకటవ జోన్ కు 02, రెండవ జోన్ కు 12, 3వ జోన్ కు 21, నాలుగవ జోన్ కు 06, 5వ జోన్ కు 09, ఆరవ జోనుకు 07, ఏడవ జోన్ కు 01, 8వ జోన్ కు 12, జివిఎంసి ప్రధాన కార్యాలయానికి 12 ఫిర్యాదులు అందాయని తెలిపారు. అలాగే జివిఎంసి పరిపాలన విభాగానికి 03, రెవెన్యూ విభాగమునకు 03, ప్రజా ఆరోగ్య విభాగమునకు 05, పట్టణ ప్రణాళిక విభాగమునకు 44, ఇంజనీరింగు విభగమునకు 16, మొక్కల విభాగానికి 02, యు సి డి విభాగానికి 09 కలిపి మొత్తంగా 82 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు.

ఈ ఫిర్యాదులకు సంబంధించిన విభాగాధిపతులు ప్రజలు పెట్టుకున్న అర్జీలను/ఫిర్యాదులను నిర్ణీత సమయం లో పరిష్కరించాలని జివిఎంసి కమిషనరు అధికారులను ఆదేశించారు.

జివిఎంసి కమిషనర్ మాట్లాడుతూ గత వారంలో వచ్చిన వినతులు విభాగాల వారీగా ఎన్ని పరిష్కరించారని ఆరా తీసి, మిగిలినవి వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు

ఈ కార్యక్రమంలో ప్రధాన ఇంజనీరు పి.రవిశ్వరాజు, అదనపు కమిషనర్ డా.వి.సన్యాసి రావు, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ వాసుదేవ రెడ్డి, ఎఫ్.ఎ & ఎ.ఓ మల్లికాంబ, పర్యవేక్షక ఇంజనీర్లు సత్యనారాయణరాజు, శాంసన్ రాజు, రామమోహనరావు, వేణుగోపాల్, గోవిందరావు, డిపిఓ చంద్రిక, ఫణిరాం, చక్రవర్తి, బయోలాజిస్ట్ సాంబమూర్తి, ఎసిపిలు, కార్యనిర్వాహక ఇంజినీర్లు, యుసిడి, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పెంట గ్రామ పంచాయతీలో జగనేన్న ఇల్లు ఘనంగా ప్రారంభోత్సవం

పద్మనాభం, (విశాఖ సమాచారమ్): పద్మనాభం మండలం పెంట గ్రామ పంచాయతీ లో ఘనంగా స్థానిక ఎంపీపీ కె రాంబాబు మండల వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు కోరాడ లక్ష్మణరావు జగనన్న ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదల పెన్షన్ సంక్షేమ రాజ్యం అభివృద్ధి ప్రదాత అయినటువంటి మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అలుపెరగని నాయకులు నిత్యం ప్రజల మధ్యన తిరుగుతూ ఉన్న మన భీమిలి ఎమ్మెల్యే అవంతి శ్రీనివాసరావు చొరవతో మన మండలంలో ఎక్కువమందికి జగనన్న కాలనీలో ఇల్లులు లబ్ధి పొందిన ప్రతి పేదవాడు కూడా ఎంతో సంతోషంగా ఉన్నారని అలాగే నవరత్నాలని పథకాల ద్వారా ప్రజలకు సంక్షేమమే కాకుండా అభివృద్ధి గడప వద్దకే ప్రజా సేవా కార్యక్రమాలు అందించడంలోని భారతదేశంలోని ఏకైక ప్రభుత్వం మన రాష్ట్ర ప్రభుత్వం అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక పంచాయతీ నాయకులు తో పాటు వైఎస్ఆర్సిపి పార్టీ శ్రేణులు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో వైఎస్ఆర్సిపి కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రానున్న ఎన్నికల్లో కాపులు వైసీపీకి బుద్ధి చెబుతారు

జనసేన జిల్లా అధ్యక్షులు పంచకర్ల రమేష్ బాబు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): రానున్న ఎన్నికల్లో కాపులు వైసీపీకి తగిన బుద్ధి చెబుతారని జనసేన జిల్లా అధ్యక్షులు పంచకర్ల రమేష్ బాబు చెప్పారు. సోమవారం నగరంలోని హెూటల్ మేఘాలయలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో ఆయన మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక ప్రతి కులం వారితో పవన్ కళ్యాణ్ ని తిట్టిస్తున్నారని, ఇప్పుడు కాపు కమ్యూనిటీలో ఆ పని చేయిస్తున్నారని, కాపు జాతికి పీరేమి న్యాయం చేశారని ప్రశ్నించారు. కాపులను చంద్రబాబు నాయుడుకి తాకట్టు పెట్టారని అవాకులు చివాకులు మాట్లాడు తున్నారన్నారు. నిజంగా కాపుల మీద ప్రేమ ఉంటే, కాపు జాతిని తిట్టపచ్చా అని ప్రశ్నించారు. పవన్ అధికారంలోకి వచ్చి ఏమైనా చేయకపోతే ప్రశ్నించవచ్చు అన్నారు. జగన్ చేసిన ఎంగిలి మెతుకుల కోసం మాట్లాడటం లేదా అని అడిగారు.

ఆయా కులాల్లో ఎవరిని ఎదగనివ్వరా అని ప్రశ్నించారు. పవన్ కళ్యాణ్ కు సినిమాల ద్వారా కోట్ల రూపాయల వస్తుందని, ప్యాకేజీ తీసుకోవాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. హరి రామ జోగయ్య తనయుడు సూర్య ప్రకాష్, ఏ ప్యాకేజీ కోసం వైసీపీలోకి చేరాడో అన్నారు. సూర్య ప్రకాష్ కూడా పవన్ కళ్యాణ్ తిడుతున్నారంటే, కొడుకును కంట్రోల్ చేయలేవా అని హరీ రామ జోగయ్యని ప్రశ్నించారు. రంగా హత్య కేసులోని ప్రధాన నిందితుడు వైసిపిలో ఉంటే మాట్లాడరా అని అడిగారు. వైసీపీ మంత్రులను ఎమ్మెల్యేలను జాతులు, కులాలు క్షమించవన్నారు. తప్పనిసరి పరిస్థితిలో కులం కోసం మాట్లాడాల్సి వచ్చిందన్నారు. పిఠాపురం కాలనీ రోడ్డులోని తోపుడుబండ్ల తొలగింపుపై విలేకరులు అడిగిన ప్రశ్నకు జవాబు ఇవ్వడానికి జనసేన కార్పొరేటర్ మూర్తి యాదవ్ కాసేపు తడబడ్డారు. తర్వాత మాట్లాడుతూ వేరే దగ్గర మార్కెట్ ప్లేస్ కట్టించామని అక్కడికి వెళ్ళిపొమని చెప్పామని మూర్తి యాదవ్ బదులిచ్చారు. అనేక చోట్ల రోడ్ల పక్కన ఉన్న చిరు వ్యాపారాలను తొలగించారని, తాను అలాగే చేస్తున్నానని బదులిచ్చారు. ఇదిలా ఉండగా అసన్నీ అధికార పార్టీకి చెందినవారు తమ స్వలాభం కోసం ఆయా ప్రాంతాల్లో తొలగించి ఉండవచ్చని, ప్రతిపక్షంలో ఉన్నవారు చిరువ్యాపారుల వైపు ఉండి ఆదుకోవాలని, అందుకు విరుద్ధంగా మూర్తి వ్యవహరించడం సరికాదని ఓ విలేఖరి మూర్తిని నిలదీశారు . సమావేశంలో జనసేన నాయకులు పి వి ఎస్ ఎస్ రాజు కూడా పాల్గొన్నారు.

జర్నలిస్ట్ వైద్యం కు 50వేలు విరాళం

అండగా ఉంటామని హామీ

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): జర్నలిస్టులకు అన్ని విధాల అండగా ఉంటామని తన పరిధి మేరకు సహాయము అందిస్తామని సింహాచలం దేవస్థానం ట్రస్టు బోర్డు సభ్యుడు, జాతీయ జర్నలిస్టుల సంఘం ప్రధాన కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు హామీ ఇచ్చారు.గత కొంతకాలంగా ఎవన్యులర్ నెఫ్రాసిస్ (అర్థో) వ్యాధితో బాధపడుతున్న వి టెలి న్యూస్ ఛానల్ రిపోర్టర్ నడిపిల్లి మోహన్ కృష్ణకు వైద్య ఖర్చుల నిమిత్తం గంట్ల శ్రీనుబాబు, 41 వ వార్డు కార్పొరేటర్, స్థాండింగ్ కౌన్సిల్ సభ్యురాలు కోడిగుడ్ల పూర్ణిమ శ్రీధర్‌లు సంయుక్తంగా సోమవారం 50 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఇందులో గంట్ల శ్రీనుబాబు 25 వేల రూపాయలు, కోడిగుడ్ల పూర్ణిమ శ్రీధర్ 25 వేల రూపాయలు అందజేసి మోహన్ కృష్ణకు అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ ఈ వ్యాధికి ఉత్తరప్రదేశ్ లో ఉత్తమ వైద్యం లభిస్తుందని, వైద్య కొరకు సుమారు రెండు లక్షల రూపాయలు ఖర్చు కాగలదని సాటి జర్నలిస్టులు తనకు సమాచారం ఇచ్చారని తెలిపారు. మానవత్వంతో స్పందించి కోడిగుడ్ల శ్రీధర్ తో కలసి మోహన్ కృష్ణకు ఆర్థిక సహాయం చేసినట్లు తెలిపారు. గత కొన్నేళ్లుగా వివిధ సేవా కార్యక్రమాలు చేస్తున్నానని, ముఖ్యంగా కరోనా సమయంలో జర్నలిస్టులకు అండగా వివిధ కార్యక్రమాలు చేపట్టినట్లు శ్రీనుబాబు తెలిపారు.ఈ కార్యక్రమం లో సీనియర్ పాత్రికేయులు ఇస్మాయిల్, ఈశ్వర్ రావు, ప్రభాకర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

175 స్థానాలకు బీఎస్పీ పోటీ

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): బహుజనుల చైతన్యం కోసమే కాన్షిరాం బహుజన సమాజ పార్టీ స్థాపించారని మాజీ డిజిపి జె.పూర్ణచంద్రరావు అన్నారు. సోమవారం నగరంలోని పౌర గ్రంథాలయంలో జరిగిన బిసి ఆత్మీయ సభ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ బిఎస్పి రాష్ట్ర సమన్వయ కర్తగా తనను నియమించి నందుకు మాయావతికి ముందుగా కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో రెండు ప్రధాన పార్టీలు, రెండు కులాల మధ్య రాజకీయ సంఘర్షణ జరుగుతుందన్నారు. కోట్లు ఇచ్చి ఓట్లు కొనుగోలు చేసే ధనవంతులు మాత్రమే ప్రధాన రాజకీయ పార్టీల్లో ఉంటూ ప్రజలను శాసిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ తరహా రాజకీయాలు వల్ల ఉత్తరాంధ్ర వెనుక బాటు తనానికి గురైందన్నారు. రెండు ప్రధాన పార్టీల్లో 67 మంది రెండు కులాల వారు వున్నారని యాదవ, గౌడ్ 15 సీట్లు, ఎస్సి ఎస్టీ ఏడు సీట్లకు పరిమితం అయ్యారని తెలిపారు.

ఇంజనీరింగ్, ఉన్నత చదువులు చదివినవారు చిన్న ఉద్యోగాలు చేసు కుంటున్నారని తెలిపారు. రాజకీయాలు వ్యాపారమయం అయ్యా యని, నాలుగు వేల కోట్లు ఖర్చు చేస్తేనే సిఎం అవుతున్నారని, అటువంటివారు అవినీతి మీద మాట్లాడం విడ్డూరంగా ఉందన్నారు. కార్పొరేట్ ఫండింగ్ లేని ఏకైక పార్టీ బి ఎస్ పి అని తెలిపారు. బిజెపి, కాంగ్రెస్, వైసీపీ, టీడీపీలకు ఎలెక్టోరల్ బాండ్లు వున్నాయన్నారు. అన్ని రంగాలను ప్రైవేటుపరం చేస్తున్నారని, ప్రభుత్వ స్కూలర్లిస్ లను కూడా ప్రైవేట్ కళాశాల యాజమాన్య జేబుల్లోకి వెళ్తున్నాయని, ఇంజనీరింగ్ మెడిసిన్ చేసే పిల్లలకు ప్రైవేట్ కళాశాలలో సరైన విద్యను అందించడం లేదని చెప్పారు. రాజకీయ వ్యాపారంలో రూ.20, 30 కోట్లు పోటీ చేస్తున్న వారు ఖర్చు చేసి ఏ ఆశిస్తున్నారో ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. వేల కోట్లు ఖర్చు పెట్టి ఎమ్మెల్యేలు ఎంపీలు అయ్యి రెట్టింపు సంపాదిస్తున్నారన్నారు. రూ.వేల కోట్లు ఉండేవే ఏపీలో రాజకీయం చేయగలరని, సామాన్యులు చేయలేరని అన్నారు. ఎస్సి ఎస్టీ బీసీ మైనార్టీల ఓట్లు బ్యాంకులుగా విడదీసి ఓటు బ్యాంక్ అకౌంట్లుగా వాడుకుంటున్నారన్నారు. ఓట్లను కోట్లుగా మార్చుకుంటున్నారని విమర్శించారు. బిర్యానీ, లిక్కర్ ప్యాకెట్లు, నగదు పంచి ప్రధాన రాజకీయ పార్టీలు సభలు, సమావేశాలు పెడుతున్నాయన్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారాలు చేసేవారు, కోట్ల రూపాయల స్కాములు చేసి జైలుకు వెళ్లిన వారే ప్రధాన రాజకీయ పార్టీలో ఉన్నారని, వారే పాలకులుగా రావడం శోచనీయమన్నారు. సమైక్య రాష్ట్రం కోసం పోరాడుతామని చెప్పి రెండు రాజకీయ పార్టీలు మోసం చేశాయి అన్నారు. వైసిపి టిడిపి ప్రత్యేక హోదా తేలేకపోయారని, వీరు ఓట్లకు నోటు ఎందుకు ఇస్తున్నారో ప్రజల ఆలోచించాలన్నారు. రెగ్యులర్ గా అమలయ్యే ప్రజల సంక్షేమ పథకాలను చూపించి ఓట్లు దండుకుంటు న్నారన్నారు. ఈ మోసాన్ని బహుజనులు గమనించాలని పిలుపునిచ్చారు. రానున్న ఎన్నికల్లో బిఎస్పిని గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. బీఎస్పి ఎటువంటి కార్పొరేట్ ఫండ్ లేని పార్టీ అన్నారు. సామాన్య ప్రజల సంక్షేమమే బహుజన పార్టీ లక్ష్యం అన్నారు. రూపాయి ఖర్చు లేకుండా ఎన్ని ఓట్లు బిఎస్పికి వచ్చిన పరవాలేదన్నారు. ప్రధాన రాజకీయ పార్టీల మీద వ్యతిరేకత ఉన్నవారు బీఎస్పి లో చేరి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రమంతా బిఎస్పి 175 స్థానాలకు పోటీ చేస్తుందన్నారు. బహుజనులకు రాజ్యాధికారమే తమ మేనిఫెస్టో అన్నారు. పదవి విరమణ పొంది నిష్పక్షపాతంగా ప్రజలకు సేవ చేయాలని బిఎస్పీలో చేరినట్లు తెలిపారు. ఇంకా ఈ సభలో మాజీ ఎమ్మెల్యే, బి.ఎస్.పి ఏపీ రాష్ట్ర అధ్యక్షులు లకే రాజారావు, రాష్ట్ర కార్యదర్శి రాంబాబు, నగర అధ్యక్షులు ప్రశాంత్, డీఎస్పీ దక్షిణ ఎమ్మెల్యే అభ్యర్థి కదిరి రాము, తదితరులు ప్రసంగించారు.

యువత క్రీడల్లో రాణించాలి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): నగరంలోని యువత ఏదో క్రీడను ఎంచుకొని అందులో రాణించి విశాఖ నగర కీర్తిని పెంచాలని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. సోమవారం ఆమె ఇటీవల గోపాలపట్నంలో జరిగిన జూనియర్ బాక్సింగ్ ఛాంపియన్షిప్ పోటీలలో గోల్డ్ మెడల్ సాధించిన వారిని ఆరలోవ తమ క్యాంపు కార్యాలయంలో మెడల్స్ తో పాటు ప్రశంసా పత్రాన అందించి అభినందించారు.

ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ క్రీడలు శరీర దృఢత్వానికి ఆరోగ్య పరిరక్షణకు దోహత పడటమే కాకుండా దేశ కీర్తిని పెంపొందించేందుకు దహత పడతాయని తెలిపారు. గోపాలపట్నం లో మార్చి 1వ తేదీ నుండి 3వ తేదీ వరకు జరిగిన బాక్సింగ్ ఛాంపియన్షిప్ పోటీల్లో రాణించిన వి. హనుమంత కుమార్, నాయుడు, కుమార్ స్వామి గోల్డ్ మెడల్ సాధించి నేషనల్ ఆడేందుకు సెలెక్ట్ అయ్యారని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి క్రీడలకు ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నారని ఈ సందర్భంగా తెలిపారు. విశాఖ నగరం నుండి ఎంతోమంది క్రీడాకారులు నేషనల్ ఇంటర్నేషనల్ క్రీడల్లో రాణించారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో బాక్సింగ్ కోర్చులు బంగార్రాజు రామారావు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

శ్రీ భోగ లింగేశ్వర స్వామి ఆలయంలో శివరాత్రి ఉత్సవాలకు ఏర్పాట్లు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): పట్టణంలో గవరపాలెం కోటవీధిలోనున్న శ్రీ సర్వకామదాంబ సమేత భోగలింగేశ్వర స్వామి దేవస్థానం ఈనెల 8 వ తేది శుక్రవారము మహా శివరాత్రి మహోత్సవం ఘనంగా నిర్వహించుటకు ఆలయ చైర్మన్ ఆళ్ల నాగేశ్వర రావు ఆలయ కార్యనిర్వహణ అధికారి కీర్తి ఆదినారాయణ ధర్మకర్తలు, అర్చకులతో సోమవారం సమావేశం నిర్వహించారు. శివరాత్రి పర్వదినం రోజున తెల్లవారుజాము 4 గంటలనుండి స్వామి వారి దర్శన ములు మొదలవుతాయని రుద్రాభిషేక ములు, శాంతి హెూమములు, శివ నామ సంకీర్తన తో ఏకాహములు, పసుపు కుంకుమ నోములు, మొదలగు పూజలు ఉంటాయని ఆలయ చైర్మన్ నాగేశ్వరరావు పేర్కొన్నారు. అలాగే శివనామ భక్తిగీతాలు ఆర్కెస్ట్రా, కొలాటములు, విద్యుత్ దీప కాంతులతో బానసంచాతో ఈ ఉత్సవం అత్యంత ఘనంగా నిర్వహించ బడుతుందని అన్నారు, ఈ సంవత్సరము దేవాలయ ప్రాంగణములో రావణ వాహనం పై శివతాండవ మూర్తి ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందన్నారు. భక్తుల సౌకర్యార్థం ప్రసాద వితరణ, మంచినీరు సదుపాయం మరియు క్యు లైన్లు వద్ద బారికేడ్‌లు భక్తులకు ఏ ఇబ్బంది కలగకుండా భాతు రూప్స్ కూడా ఏర్పాటు చేయుట జరిగిందని భక్తులు స్వయంభు భోగలింగేశ్వరుని లింగోద్భవ సమయములో స్వామిని దర్శించుకుని తీర్థ ప్రసాదములు స్వీకరించ వలసిందిగా ఆలయ చైర్మన్ నాగేశ్వర రావు కోరారు. ఈ కార్య క్రమములో ధర్మకర్తలు కొణతాల కృష్ణంరాజు, వాసుపల్లి తాతయ్యలు, కొండ్రేగుల రాము, కొణతాల అప్పాజీ త్రినాథ రావు, సింగంపల్లి రాజేశ్వరి నాగరాజు, మెలిపాక దుర్గా ఈశ్వర రావు, ఎక్సఫెసియో మెంబర్ సెరూరి నారాయణ రావు, దేవాలయ అర్చకులు, దేవాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మోహన వెంకట రెస్ట్ హోమ్స్ (రి)

ప్రశాంతినగర్, తిరుపతి: ఫోన్ : 9393932718

మీరు ప్రతీఏటా తిరుపతి-తిరుమల పుణ్యక్షేత్రంలోని శ్రీవేంకటేశ్వర, పద్మావతి అమ్మవార్ల దర్శనం ఇష్టంగా చేసుకుంటూ ఉంటారు. రోజు రోజుకు పెరుగుతున్న భక్తుల కారణంగా ఇప్పుడు తిరుపతిలో గాని, తిరుమలలో గాని వసతి చాలా కష్టమవుతోంది.

ఇలాంటి సమస్యకు పరిష్కారంగా తిరుపతిలో (బస్‌స్టాండ్ రైల్వేస్టేషన్‌లకు కేవలం 8.5 కి.మి. దూరంలో) ప్రకృతి వనరులతో 14 ఎకరాల స్థలంలో ప్రశాంతినగర్ నిర్మాణంలో ఉంది.

అనేక అధునాతన సౌకర్యాలతో సుమారు 500 స్టూడియో అపార్ట్‌మెంట్లు మీకు అందుబాటులోకి వస్తున్నాయి. ఇప్పటికే 40 అపార్ట్‌మెంట్లతో ఒక బ్లాక్ సిద్ధంగా ఉంది. 24x7 రవాణాసౌకర్యం కూడా యాజమాన్యం కల్పించింది.

సంవత్సరానికి 5 రోజులు ఈ సుభప్రదమైన ఆవాసం పొందడానికి మీకు ఇప్పుడు చక్కని అవకాశం లభిస్తోంది. కేవలం ఒక లక్షరూపాయలు (+ 18శాతం జీఎస్టీ చెల్లించి) ఒక సింగిల్ బెడ్ అపార్ట్‌మెంట్‌ను మీరు ఒక సంవత్సరంలో 5 రోజులు చొప్పున 12 ఏళ్ల పాటు వినియోగించుకోవచ్చును.

లభించే సదుపాయాలు : ఆన్‌లైన్ ద్వారా బుకింగ్ సదుపాయం. 24x7 రవాణా సౌకర్యం. మీరు స్వయంగా కూడా వాహనాలు నడపవచ్చు. (2,4 వీలర్ ఎలక్ట్రిక్ వాహనాలు) 24x7 క్లినిక్, గదిలో ఫ్రిజ్, మంచం, పరుపు, ఏసీ, సోఫా, టేబుల్, ఎల్‌పీజీ స్టా, గిన్నెలతో సహా కిచెన్.

పూర్తి శాఖాహార భోజన, ఫలహారశాల, అన్నిరకాల వస్తుసామాగ్రి దుకాణములు, వాకింగ్ ట్రాక్, ఈతకొలను, ఔషధ మొక్కలతో కూడిన వనసంపదల ఉద్యానవనం. అహ్లాదకరమైన ఆధ్యాత్మిక సంగీతభరిత వాతావరణం, ఉచిత వైఫై లభిస్తాయి.

24×7 రక్షణ, లాండ్రీ, ఇతర సేవలు లభిస్తాయి.

వివరములకు సంప్రదించండి.

9393949345, 8247526179

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 9949413661, Parawada : Cell: 77804 33919, Srikakulam : Cell: 70321 98574, Araku : Cell: 94401 84106,
VSP : 7981904385, 8885687610, Maddilapalem : 9966708776, Yelamanchili : 9441356676